

# అడగండి చెబుతాను

★ నపుంసకత్వం (స్తంభన దోషాలు)

★ హస్తప్రయోగం ★ సంతానం లేకపోవటం

★ అనారోగ్యమూ-సెక్స్

★ కామవాంఛ లేకపోవటం ★ నిద్రా స్ఖలనాలు

★ శీఘ్రస్ఖలనం ★ అసహజ కామప్రవర్తన

★ స్వలింగ ఆకర్షణ సమస్య

★ జననాంగ దోషాలు ★ దాంపత్య సమస్యలు

★ లైంగిక ఆరోగ్యం

★ ఇతర సెక్సు సమస్యలు, సందేహాలు

ఉంటే ... ఈ శీర్షికద్వారా

**ఉచితంగా**

జవాబులు లభిస్తాయి.

వ్యక్తిగతంగా జవాబు కోరితే స్వంత అడ్రసు రాసిన కవరు, 5 రూ॥ల స్టాంపులు జతపరచాలి.

మీ పేరు, వివరాలు, రహస్యంగా ఉంచబడతాయని వేరే చెప్పక్కర్లేదు. పూర్తి అడ్రసు వ్రాసిన కవరు, స్టాంపులు జతపరచని పాఠకులకు వ్యక్తిగతంగా జవాబులివ్వబడవు.

తమసోమా జ్యోతిర్గమయ

" చుట్టూఉన్న చిమ్మచీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే, ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది."

## కండోమ్, బిళ్ళలూ కాకుండా...

మా పెళ్ళయి 9 నెలలయింది. మాకిప్పుడే సంతానం వద్దని కొన్నాళ్ళు కండోమ్ వాడేము. అది సుఖంగా అనిపించక, మానేసాము. యిప్పటి వరకు రతి సమయంలో స్ఖలించేముందు నేను అంగాన్ని బయటకి తీసేస్తున్నాను. 2 సార్లు బయటకు తీస్తుండగానే స్ఖలనమైపోయింది. లక్కీగా గర్భం రాలేదు. కాని స్ఖలించే సమయానికి బయటకి తియ్యడంవల్ల యిద్దరికీ అసంతృప్తి కలుగుతోంది. యోనిలోపలే స్ఖలించినా గర్భం రాకుండా ఉండే మరోపద్ధతి చెప్పండి. నా భర్యకు పిల్సు పడలేదు. జాండీస్ వచ్చిందని, డాక్టరుగారు ఇంక వాడవద్దన్నారు.

-ఆర్.పి., రాజమండ్రి

జ. ఆల్‌రైట్, ఆల్‌రైట్! టుడే యోనిబిళ్ళలు వాడుకోండి. రతి జరిపే ప్రతిసారీ రతికి 15 ని॥ల ముందు ఆ బిళ్ళని యోనిలోపలికి చొప్పించాలి (అందుకోసం ఒక ప్లాస్టిక్ అప్లికేటర్ ఆ బిళ్లలతో పాటు లభిస్తుంది). ప్రతి రతికీ ఒకొక్క బిళ్ళవాడాలి. ఇది యోనిలో కరిగి గర్భనిరోధం కలిగిస్తుంది. ఇదో పద్ధతి.

రెండోది సహేలీ, సెంట్రాన్ వంటి మాత్రలు వాడవచ్చు. వీటిల్లో హార్మోను పదార్థం ఉండదు కనుక సైడ్ ఎఫెక్టులు తక్కువ. ఈ బిళ్ళల్ని వారానికొకటి వేసుకుంటే చాలు. అయితే మొదటి 3 నెలలూ మాత్రం వేరేగా వాడాలి.

ఎలాగంటే: మొదటినెల బహిష్టయిన తొలి రోజున ఒకమాత్ర వేసుకోవాలి. అక్కడినుంచి ప్రతి 3 రోజులకీ ఒక మాత్రవేసుకోవాలి. ఇలా 3 నెలలు వాడేక అక్కణ్ణుంచి వారానికోరోజు వేసుకుంటే చాలు.

ఈ రెండూ సులువైన పద్ధతులు. ఇవికాక ప్రొజెస్టిరాన్ మాత్రమే ఉండే బిళ్ళల్ని వాడచ్చు; లేదా డిపోప్రొవెరా యింజెక్షన్లు చేయించుకోవచ్చు కాని వాటివల్ల కొద్దిగా సైడ్ ఎఫెక్టులుంటాయి.

## గాభరా పడకండి

మా అబ్బాయిని పెళ్ళి చేసుకోమంటే ఒప్పుకోవటం లేదు. పెళ్ళికి పనికిరానంటున్నాడు. మేమంతా దెబ్బలాడాము. తన పురుషాంగం తేడాగా ఉందని, తను పెళ్ళికి పనికిరానంటుంటే దెబ్బలాడి చూపించమన్నాము. తీరా చూస్తే అది స్తంభించినప్పుడు కుళాయిలా ఉంది. చివర భాగం అడుక్కి వంగి ఉంది. అలా ఉంటే దాంపత్యం

## అభిసారిక ప్రచురణలు

### లైంగిక విజ్ఞాన గ్రంథాలు

| | |
|---|---|
| లైంగిక వైద్యశాస్త్రం - 1 | రు. 25 |
| లైంగిక వైద్యశాస్త్రం - 2 | రు. 30 |
| లైంగిక వైద్యశాస్త్రం - 3 | రు. 25 |
| కామ జిజ్ఞాస | రు. 15 |
| తీయని బాధ | రు. 20 |
| కామవాంఛ | రు. 20 |
| వాత్స్యాయన కామసూత్రాలు-2 | రు. 40 |
| జననాంగ విజ్ఞానం (డా॥పూషా) | రు. 24 |
| కామశిల్పం | రు. 50 |
| దాంపత్య రహస్యం | రు. 50 |
| రతి రహస్యం | రు. 25 |
| సృష్టి రహస్యం | రు. 25 |
| నాగరిక దాంపత్యం | రు. 20 |
| పిల్లల పెంపకం | రు. 25 |
| సంతానం 1వ భాగం | రు. 25 |
| గర్భధారణ సమస్యలు | రు. 20 |
| సౌష్టవం | రు. 20 |
| శీఘ్రస్ఖలనం | రు. 25 |
| సెక్సాలజీ డిక్షనరీ (ఇంగ్లీష్) | రు.150 |

### ఇతర రచనలు

| | |
|---|---|
| మనస్తత్వాలు | రు. 20 |
| ప్రియురాలు | రు. 20 |
| పెళ్ళి తిరకాసు | రు. 20 |
| వరూధిని | రు. 20 |
| వైశేషికమ్ | రు. 10 |
| గౌతమధర్మ సూత్రాలు | రు. 30 |
| మీరు మీ ఆరోగ్యం (డా॥ పూషా) | రు.20 |
| యోగ చికిత్స | రు. 25 |
| యోగాభ్యాసం | రు. 20 |
| కామేశ్వరి కథ | రు. 30 |

కావలసినవారు పుస్తకాలకు ఆర్డరిస్తూ
కొంతసొమ్ము ఎడ్వాన్స్‌గా పంపాలి

రాంషా-శిరీష పబ్లికేషన్స్,
40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట-533 440.
ఫోన్:2327454


చెయ్యలేడు గదా! యిలా ఎందుకుంది? వాడు బాగుపడే మార్గం లేదా? దయచేసి ఈ సమస్యకు తగిన సలహా ఇవ్వగలరు.

- కె.టి., వరంగల్

జ. మీరు చెప్పలేదు. ఆ అబ్బాయి మూత్ర ద్వారం అంగానికి అడుగు భాగాన, రెండు సెంటీమీటర్ల దూరంలో ఉంటుంది. చూడండి. అలా ఉండటాన్నే హైపోస్పాడియస్ అంటాము. అంటే అధోముఖ ముఖద్వారం ఉండటమని అర్థం. అది నాలుగు చోటుల్లో ఎక్కడైనా తెరచుకొని ఉండవచ్చు.

1. గ్రంధిలోను, 2. శిశ్నం మీద, 3. శిశ్నమూలం వద్ద, 4. బీజకోసం అడుగున.




ఇప్పుడు మీ అబ్బాయికి మూత్రద్వారం గ్రంధిలో (1) తెరచుకొని ఉంటుంది. అందుకే స్తంభించినప్పుడు అతని అంగం కుళాయి ఆకారంలో ఉంది. దాని మెడక్రింద కండరాలు నొక్కుకుపోయి ఉన్నాయి. ఆ దశనే కార్డీ (Chordee) అంటాము. ఇలా కొయ్యబారిన కండరపు మెడగల పురుషాంగాన్ని చికిత్సద్వారా సరిచేయవచ్చు. యూరాలజిస్టుకి చూపించండి.

## చాదస్తపు మొగుడు

మా పెళ్ళయిన తర్వాత ఫస్ట్‌నైట్‌లో మావారికి అంగం సరిగా స్తంభించలేదు. ఆయన ఈ విషయమై ఒక భూతవైద్యుడిని అడిగితే వారి బంధువులెవరో చేతబడి చేసారని, దానికి ఏడాది టైముందనీ, ఆలోగా బాగు చేయించుకోకపోతే పూర్తిగా నపుంసకత్వం వచ్చి, కాపురం కూలిపోతుందనీ చెప్పాడట! మావారు బాగుచేయమంటే నిమ్మకాయలు, కల్లు, కొబ్బరికాయలు తింపేశారట! అప్పట్నుంచీ మావారు ఎవరో తనకు చేతబడి చేశారని చెప్పి మనసులో బాధపడిపోతుంటారు.

మావారు ఒకసారి నేను బైటున్నప్పుడు వెనుకనుంచి మలద్వారంలో రతిచేశారు. అప్పుడు నేను చాలా బాధపడ్డాను. ఆయన అప్పట్నుంచీ ఆ వెధవ పని ఎందుకు చేశానా అని బాధపడుతుంటారు.

నాకు పెళ్ళయిన ఒక సంవత్సరానికి ఒక బిడ్డ పుట్టింది. ఇప్పుడు మాకు పెళ్ళయి మూడేళ్లు నడుస్తోంది. ఇపుడు నాకు మళ్ళీ 5వ నెల. నేను తొలి పురుడు పోసుకున్నప్పుడు నాకు బాధ కల్గింది. నేను బ్రతకనేమో అనుకున్నాను. అది మా వారితో చెప్పాను. ఆయన దానిని గోరంతలు కొండంతలుగా ఊహించుకొని బాధపడుతూ వుంటారు. 'సెక్సు చెయ్యకపోతే కడుపురాదు. కడుపువస్తే పురుటిబాధ వస్తుంది. ఎందుకీ పని చేశానని బాధపడతారు.

మావారు వారినికి రెండుసార్లు నాతో కలుస్తారు. ఒకొక్కసారి రెండుసార్లు కలుస్తారు. రెండవసారి ఎక్కువ టైము తీసుకొంటుంది. మావారు నన్నడిగారు మొదటిసారి చేస్తే బాగుంటుందా? రెండవసారి చేస్తే బాగుంటుందా?- అని. రెండవసారే బాగుందని నేను చెప్పాను. మొదటిసారి బాగాచేయలేదు గదా అని బాధపడ్డారు.

నేను బైట చేరినప్పుడు వినకుండా ఒకసారి రతి చేశారు. అప్పుడు నా రక్తాన్ని చూసి బాగా ఫీలయ్యారు. ఇంతరక్తం పోతుందా? అని నన్నడిగారు. అవునని చెప్పాను. అప్పట్నుంచీ అదే ఆలోచన!

ఒకసారి మేమిద్దరం రతిలో ఉండగా మా అత్తమ్మ కిటికీలోంచి చూసింది. మావారు షాక్ తిన్నారు. స్తంభన వైఫల్యం జరిగింది. అప్పట్నుంచీ మేము రతిలో పాల్గొన్నప్పుడల్లా మా అత్తమ్మగాని, మరెవరైనాగాని కిటికీలోంచి చూస్తారేమోనన్న భయం అతన్ని పట్టుకుని ఆనందాన్ని చెడగొట్టేస్తోంది.

మేమిద్దరం కలుస్తూండగా వారికి ఒకసారి గుండెల్లో నెప్పి వచ్చిందట! యిలాగే రతి చేసుకొంటూ ఉంటే గుండె ఆగి చచ్చిపోతానని భయం పడుతున్నారిప్పుడు.

ఈ ఛాదస్తపు మనస్తత్వాన్ని భరించలేక ఆయన్ని బాగా అవమానించాను. మాకు పెళ్ళయి రెండవ ఏడు నడుస్తుండగా మేమిద్దరం మాటామాటా అనుకున్నాం. ఆయన చెయ్యిచేసుకున్నారు. నేను చెప్పకుండా నా పుట్టింటికి వెళ్లిపోయాను. పోయి 8 నెలలకు

వచ్చాను. ఆయన చాలామంచి వారు. నన్నేమీ అనలేదు. కాని, ఎందుకు చెయ్యి చేసుకున్నానా అని యిప్పటికీ బాధపడుతుంటారు.

రతిచేసి, నన్ను పశువులా మోటుగా ఎలా పీడించానా అని బాధపడతారు.

వీరిని బాగుచేయాలంటే ఎలా? మీరే సరైన సలహా ఇవ్వగలరు.

-సి.ఎస్., కాగజ్‌నగర్.

జ. కొందరికి దుఃఖ భాజనత్వం ఉంటుంది. దానినే హైపో కాండ్రియాసిస్ అంటాము. ఆ మనిషి ఎప్పుడూ దేని గురించో దాని గురించి బాధపడుతూనే ఉంటాడు. తన పుంసత్వానికెవడో చేతబడి చేశాడన్న బాధ, అఘోరతిచేసి హింసించానన్న బాధ, పురిటి కష్టం తెచ్చి పెట్టానన్న బాధ, తొలిరతి బాగా చెయ్యలేకపోతున్నానన్న బాధ, అత్తమ్మో, పొరుగింటి చుక్కమ్మో కిటికీలోంచి చూస్తుందన్న బాధ, గుండెల్లో నెప్పి వచ్చి చచ్చిపోతానన్న బాధ - అన్నిటికీ బాధపడిపోవటమే ఈయనకు అలవాటయిపోయింది. అలా దేనికో దానికి బాధపడకుండా బ్రతకలేని దుస్థితిలో ఉన్నాడాయన!

చిన్నప్పుడు యితన్ని తలిదండ్రులు చాలా కఠినంగా పెంచి ఉంటారు. మనిషి మనస్సును ఎదగనివ్వలేదు.

ఎంత చీకట్లో పెంచినా మొక్క వెలుగు వైపే మొగ్గుతుంది. వెలుగులోకి రానంత వరకూ అది పాలిపోయే ఉంటుంది. వెలుగులోకి వచ్చాక వెనుదిరగకుండా వెల్లివిరుస్తుంది.

ఇతగాడు భార్యావంతుడైనాడు. అదృష్టవశాత్తూ భార్య తెలివైనదీ, ఆరోగ్యవంతమైనదీ లభించింది. ఈ వెలుగులో అతగాడు తన చీకటి భీవాలను వదిలి కొత్త దృక్పథాన్ని పెంచుకోవాలేగాని, పాత చీకటికి అలవాటుపడి దివాంధంలా మిగిలిపోకూడదు.

అమ్మాయి, నువ్వు రాసిన ఉత్తరాన్నిబట్టి నీ ప్రజ్ఞాపాటవాలను మేము గుర్తించాము. నువ్వే అతనికి గురువై ఈ అజ్ఞానాన్ని పోగొట్టు. సైకోథెరపీ నిమిత్తం నువ్వెంత డబ్బిచ్చినా మరొకరివల్ల అంత చవ్పున బాగుపడే అవకాశం లేదు. నువ్వే బాగు చేసుకోవాలి.

## ఏం చేయమంటారు?

నా వయస్సు 26 సం॥లు. నాకు ఈ మధ్యనే పెళ్ళయింది. శోభనం రోజు నా భార్యయోని లూజుగా ఉండటం, స్తనాలు మెత్తగా వ్రేల్లాడుతూ ఉండటం చూసి ఆమె నడిగాను. ఆమె ఏడుస్తూ విషయమంతా చెప్పివేసింది. ఆమెకు మూడేళ్లనుంచి మరొకనితో అక్రమ సంబంధం ఉందని. ఈ పదహేను రోజుల నుంచీ ఆమె అనుభవం నన్ను కలవర పరుస్తోంది. ఆమె తనగత జీవితాన్ని చెప్పిన రాత్రే "నేను నిన్ను వదిలేస్తాను. నా ఆస్తి నీకు దక్కుతుంది. నువ్వు సుఖంగా ఉండు. నను చచ్చిపోతాను" అని చెప్పితే ఏడ్చింది. తనూ చస్తానంది.

వాళ్లు కట్నం సరిగా యివ్వలేదు. బంగారం యివ్వలేదు. యింట్లో తగాదాలవుతున్నాయి. నేను ఆలోచించాను. మంచి శీలం, మనస్సు లేని నా భార్యతో ప్రస్తుతం కాపురం చేసినా, కొంతకాలం తర్వాత నేను బలహీనుడనైతే, సుఖపెట్టలేకపోతే, నాకు మళ్లీ అన్యాయం చేస్తుంది గదా! ఆ రోజైనా నా ఓటమిని అంగీకరించలేను. చస్తాను. మరియు ప్రతిసారి ఆమెను చూసినప్పుడల్లా ఆమెకున్న అక్రమ సంబంధం గుర్తుకొస్తుంది. అలా అనునిత్యం బాధపడటం కన్నా, హాయిగా కన్నుమూయటం మేలనిపిస్తుంది. యిప్పుడు పురుగులమందు తెచ్చి యింట్లో పెట్టుకుని, మీ ప్రత్యుత్తరం చదివాక చస్తాను. నన్ను క్షమించండి.

- మీ అభిమాన పాఠకుడు


## జంటనగరాల్లో మా ప్రచురణలు దొరుకు చోట్లు

**పంపిణీదార్లు**

**కిన్నెర ఏజెన్సీస్, 1-11-141, శ్యాంలాల్ బిల్డింగ్, బేగంపేట, ఫోన్ : 2776 7820**

### హైదరాబాద్

1. విష్ణు న్యూస్ ఏజెన్సీస్, బ్యాంక్ స్ట్రీట్, కోటి సర్కిల్, ఫోన్: 24611176
2. శ్రీ రాందాస్ పాన్‌షాప్, ఖైరతాబాద్, ఫోన్ : 3397278
3. శ్రీ వై. నరసింహ, బుక్‌సెల్లర్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన, కోఠి, ఫోన్: 2465 2975
4. ఎమ్. హనుమంతరావు న్యూస్ ఏజన్సీస్, నియర్ రేంబో సెంటర్ స్కూల్, సునంద హోటల్ లేన్, చిక్కడపల్లి.
6. ఎస్. జగన్, డైమండ్ బుక్‌స్టాల్, ఏక్ మినార్ మసీద్ వద్ద, నాంపల్లి, ఫోన్ : 23205034
7. మురళి బుక్‌స్టాల్, పన్నాలాల్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, విద్యానగర్, హైదరాబాద్.
8. శ్రీ పాండురంగారావు, న్యూస్ డిస్ట్రిబ్యూటర్, S.No. 5-4-778/1, Bhagwandas Bada, Opp. G. Pulla Reddy Sweet Home, Abids, Hyderabad. ✆ 24737665
9. శ్రీ దామోదర్, దుర్గాభవన్ బుక్‌స్టాల్, నాంపల్లి స్టేషన్‌వద్ద
10. జగదాంబ బుక్‌స్టాల్, ఆర్.సి. రెడ్డి స్టడీ సెంటర్ దగ్గర, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

### సికింద్రాబాద్

1. ఆల్ఫా బుక్‌స్టాల్, ఆల్ఫా హోటల్ ప్రక్కన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద
2. మాజార్ బుక్‌స్టాల్, చర్చికాంప్లెక్స్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర
3. మణికంఠ డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ బుక్‌స్టాల్, జూబ్లీ బస్‌స్టేషన్, పికెట్.ఫోన్:55222225

జ. మన పత్రికలు సెంటర్ సెన్సేషను కథ లిస్తున్నాయి. మన సినిమాలు హీరో హీరోయిన్లు మైదానాల్లో ఒకరిమీద ఒకరు పడి పొర్లటం చూపిస్తున్నాయి. మన సినిమా పాటలు మాటల చమత్కారంతో బూతు పనుల్ని వర్ణిస్తున్నాయి. యిరుగు పొరుగు యువకులు వలవేసి ఆడపిల్లలకి ఎరవేసి, లటుక్కున నోటకరుచుకు పోతున్నారు. కామ స్వాతంత్ర్యం కావాలని స్త్రీ స్వేచ్ఛా ఉద్యమాలు ఎలుగెత్తి ఆందోళణ చేస్తున్నాయి. మనం కూడా బాల్య వివాహాలను నిషేధించాము. కౌమార వివాహాల గురించి ఆలోచించలేదు. స్త్రీ పునర్వివాహాన్ని చట్ట సమ్మతం చేశాము. పదిమాట్లు పరపురుషుడితో పడుకున్నా, పదిమాట్లు పెళ్ళి చేసుకున్నా ఒకటేనని ఆడపిల్లలకు అర్థమయ్యేలా శాశనాలను అమలు జరుపుతున్నారు.

అన్నిటికీ మించి యవ్వనం కలలు కనే వేళ పెళ్ళి చేయకుండా ఆడపిల్లల్నీ, మగపిల్లల్నీ విడిచిపెడుతున్నాం. వాళ్లు నియమనిష్టలతో బ్రతుకుదామనుకున్నా చీకటి పడితే శరీరం ఉండనివ్వటం లేదు. నలిపేస్తుంది. మనస్సు ఊరుకోవటం లేదు. ఎవరినో ఒకరిని సంగమిస్తోంది. అలా సంగమిస్తున్నట్లు ఊహించుకొంటూ స్వయంతృప్తి పడుతున్న వాళ్లు కొందరు.

అలాంటివి యిష్టంలేక యిరుగుపొరుగు ఆకర్షణలకు లోనై కాలుజారే వారు కొందరు. ఏదైనా ఒకే రకం వ్యభిచారమే. శీలమనేది హోరుగాలిలో నిలబడగల దీపం కాదు. వారి శరీరాలు నిర్వికారంగా పడివుండే శవాలూకావు. ఈ సత్యం ఎంతమంది పెద్దవాళ్ళకి తెలుసు?

తెలిసినా ఏం చెయ్యగలరు? మీలాంటి హ॥ప్ర. మగవాళ్లందరికీ కన్యకన్నా కట్నాలే ప్రధాన మాయే! అంత డబ్బు యిచ్చుకోలేక ఆడపిల్ల తల్లిదండ్రులూ, యిచ్చి డబ్బు చాలక "కట్నం సరిగా యివ్వలేదనీ, బంగారం యివ్వలేదనీ" తగాయిదాలు పెట్టుకునే వరుని తలిదండ్రులూ గలలోకమిది!

అందుకే ఆడా, మగా పిల్లలందరూ పెళ్లినాటికే జవసత్వాలుడిగి తయారవు తున్నారు. వారి యవ్వనం పొర్లిపోతోంది; శరీరం సడలిపోతుంది.

హ.ప్ర.తోటి నువ్వూ వడిలి పోయావు. ఆమె యిలా వడిలిపోఇంది. పైగా ఆమె నిన్ను డబ్బిచ్చి కొనుక్కొంది. బానిసకు యజమానురాలి శీలాన్ని గురించి ప్రశ్నించే అధికారం వుందా? లేదనుకుని ఊరుకో!

ఏ స్త్రీ అయినా దేనికీ వివశురాలు కాదు. ఒక్క ప్రేమకు తప్ప! కనుక ప్రేమించడం నేర్చుకో! అప్పుడే ఆమె నిన్ను ప్రేమించడం నేర్చుకుంటుంది. ప్రేమించిన స్త్రీ ప్రియుని కోసం ఎంత త్యాగమైనా చేస్తుంది.

పెళ్ళి, పిల్లలు పుట్టటంతో స్త్రీకి కామం తీరిపోతుంది. మున్ముందు, నీకు బలహీనత ఎక్కువైననాడు, ఆమె ఏం చేస్తుందోనన్న భయం వద్దు, పిల్లలకోసం ఆమె ఎన్ని కష్టాలనైనా భరిస్తుంది.

యిక ఆమె శీలాన్ని గురించి నువ్వింత తర్జన భర్జన చేయటం అవివేకం. నీ సమస్త ఆస్తినీ ఆమెకు వదిలేసి చచ్చిపోతనంటే ఆమెకూడా చచ్చిపోతానని చెప్పిందా, లేదా? అంటే ఆమెకు నీయందు ప్రేమ కలిగిందని అర్థం. అలా పెంచుకోని నీపై ప్రేమని.

నిన్ను పెళ్ళి చేసుకున్నాక ఆమె పరపురుషుణ్ణి ప్రేమించకూడదు. అలా ప్రేమిస్తూ ఉంటే అన్యపూర్వ. ఆమెని విడిచి పెట్టాలి.

లోగడ ఏదో చేసిందని, నిన్ను పెళ్లాడాక ఏదో చేస్తుందని ఊహించకు! ఆమె శీలం చెడలేదు. స్త్రీలు చేసిన పాపాలేవి ఉన్నా (యిలాంటివి) బహిష్కృత కొట్టుకుపోతాయని మన ధర్మశాస్త్రాలు చెపుతున్నాయి. దానికి విరుద్ధంగా ఆలోచించటం అధర్మమని గ్రహించు!

## చేతనవటం లేదు

**నాకు పెళ్ళయి 15 రోజులయింది. మొదటి రాత్రి అంగంలోనికి వెళ్ళలేదు. కారణం తెలియలేదు. నాకు 17వ సం॥నుండి హస్త ప్రయోగం అలవాటుంది. 4, 5 నెలల క్రితం నుంచీ పూర్తిగా మానుకున్నాను. నా భార్య నాతో పూర్తిగా సహకరిస్తున్నది. నేను ఎలా చెపితే అలా చేస్తుంది. అయితే నేను కలిసినపుడు యోనిలోకి అంగం వెళ్ళడం లేదు. కొద్దిగా శ్రమపడినా ఫలితం ఉండటం లేదు. యోనిపైనే వీర్యం పోతున్నది. నేను దాంపత్య జీవితానికి పనికిరానా? ఇదివరలో 4, 5 స్త్రీలతో సంబంధం ఉన్నది. నేను సంతానం కనటానికి అర్హుడను కానా? నన్ను ఆదుకోగలరు.**

**-1829**

జ. నీళ్ళల్లో దూకగానే ఈత వచ్చేస్తుందా? సైకిలు మీద కూర్చోగానే సైకిలింగ్ వచ్చేస్తుందా? ఇదీ అంతే. వీటన్నిటికీ కాస్త ఓర్పు, నేర్పు కావాలి. అవి అనుభవంతో కాని రావు. కనుక గాభరా పడి బెంగపెట్టేసుకోకండి. నలుగురైదుగురు స్త్రీలతో మీకిప్పటికే సంబంధం ఉంది కనుక రతి మీకు కొత్త కాదు. మీ భార్యకు కన్నెపొర ముతకగా ఉండి ఉంటుంది. అందువల్లనే 'కొంత ప్రయత్నం చేసినా' మీకు అంగప్రవేశం సాధ్యం కాలేదు. కన్నెపొర దళసరిని, ఆ స్త్రీ స్వభావాన్నిబట్టి ఒక్కొక్క వధువుతో అంగప్రవేశానికి 4-5 రోజుల నుంచీ నెల రోజులదాకా పట్టవచ్చు. అంత వరకూ సహనంతో ప్రయత్నించాల్సిందే. అంగానికి కొబ్బరినూనె పట్టించుకోండి. ఆమె


**ఇంటర్నెట్ ద్వారా అభిసారిక చందా కట్టవచ్చు!**
**మా ప్రచురణలకి ఆర్డరివ్వవచ్చు!**



మీరు ఇంటర్నెట్ ద్వారా సొమ్ము చెల్లించి అభిసారికకు సం॥ర చందా, శాశ్వత చందా మొ॥వి కట్టవచ్చు. అలాగే రాంషా-శిరీష ప్రచురణలు ఆర్డరివ్వవచ్చు. అందుకోసం మీరు చేయాల్సిందల్లా

**http://www.sexualcounselling.com/publications.html**

అనే వెబ్‌పేజీకి వెళ్ళి మీకు కావలసిన పుస్తకాలు, చందా మొ॥ వాటిని ఎంపిక చేసుకొని క్రెడిట్ కార్డుద్వారా కాని, ICICI BANK, CITI BANK, HDFC మొ॥ బ్యాంక్‌లకు చెందిన ఎకౌంట్ల నుంచి ట్రాన్స్‌ఫర్ ద్వారా కాని ఆర్డరివ్వవచ్చును.

యోనిలోపలికంటా కూడా పట్టించాలి. ఆ తర్వాత ప్రవేశానికి ప్రయత్నిస్తే కార్యం సులభమవుతుంది. మొదటే ఒకేసారి లోతుకంటా బలంగా చొప్పించకండి. దానివల్ల ఆమెకు షాకు, భయమూ కలిగే అవకాశం ఉంది.

అయినా ప్రయోజనం లేకపోతే లేడీ డాక్టరుకు చూపించండి. ఆమె శస్త్రంద్వారా ముతక కన్నెపొరను తొలగిస్తారు. లేదా డైలేటర్స్ ఉపయోగించి యోనిద్వారం విశాలం చేస్తారు.


## కామేశ్వరి కథ




ఎన్నిసార్లు చదివినా ఖండకావ్యంలా
మనలనొక అపూర్వ ప్రపంచానికి
తీసుకుపోయే ఈ పుస్తకం...

**అభిసారిక ఏజంట్లందరి వద్దా దొరుకుతుంది. మీ ఊళ్ళో దొరక్కపోతే మీ ఏజంటుని తెప్పించమని అడగండి.**

**మార్కెట్లో ఉంది...** **వెల రూ. 30/-**


## యోనిపోటు

**నా వయసు 42 సం॥లు. నా భార్యకు 36 సం॥లు. ముగ్గురు పిల్లలు. మాది అన్యోన్య దాంపత్యమే. అయితే కొన్ని కారణాల వల్ల ఈమధ్య రతిలో మునుపటివలె తరచుగా పాల్గొనటం లేదు. నెలలో సగటున 5, 6 సార్లు కలుస్తున్నాము. ఒక్కొక్కసారి 10, 15 రోజుల దాకా వీలవడంలేదు. అలా గేప్ ఎక్కువ వచ్చిన సందర్భాలలో నా శ్రీమతికి జననాంగ ప్రాంతంలో గుంజుతున్నట్టుగా నొప్పిగా ఉండి సలుపుతోందని చెపుతున్నది. ఇలా జరగటానికి కారణమేమిటి? ఇది ఆందోళన పడవలసిన విషయమా? లేక సహజమేనా? లేదా ఏదైనా రాబోయే వ్యాధికి చిహ్నమా?**

**నేను లోగడ రతిని అరగంట నుంచి 45 ని॥ల వరకు నిర్వహించేవాడిని. కాని యిటీవల 5 ని॥లు ఉండటమే గగనమైపోతున్నది. అప్పుడప్పుడు మైథునం మధ్యలో అంగస్తంభన సడలుతోంది. దీనితో చాలా సిగ్గుగానూ, బాధగానూ ఉంటున్నది. శీఘ్రస్ఖలనం అధిగమించే విధానాలు తెలుపగలరని కోరుతున్నాను.** **-8721**


## మావద్ద లభించే ఇతర రచనలు

**క్రాంతికార్**

| | |
|---|---|
| మనసే ఒక పూలతోట | రు. 60 |
| వ్యక్తిత్వ వికాసం | రు. 50 |
| మానసిక జబ్బులనుండి బయటపడ్డం ఎలా? | రు. 60 |
| సంసారం - సైకాలజి | రు. 30 |
| సక్సెస్ | రు. 75 |
| క్రాంతికీయం | రు. 40 |
| హలో బావున్నారా? | రు. 50 |
| చదువుల్లో అద్భుతంగా రాణించడం ఎలా? | రు. 40 |

**పోలిశెట్టి బ్రదర్స్**

| | |
|---|---|
| పురాణాల్లో సైన్స్ | రు. 60 |
| జనవరి ఫస్ట్ Vs ఉగాది | రు. 20 |
| శ్రీ కృష్ణగీత | రు. 40 |

**డా॥ యర్రా**

| | |
|---|---|
| సెక్స్ ఎడ్యుకేషన్ | రు. 50 |

**బొనిగల రామారావు**

| | |
|---|---|
| అంటరాని జాతుల చరిత్ర | రు. 40 |

**కావలసిన వారు పుస్తకాలను ఆర్డరిస్తూ కొంత సొమ్ము ఎడ్వాన్సుగా పంపాలి.**

**రాంషా-శిరీష పబ్లికేషన్స్**
40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట - 533 440.


జ. రతులమధ్య దూరం పెరిగినప్పుడల్లా ఆమె యోని ప్రాంతం రక్తంతో పోటెక్కి (Vasocongestion) గుంజటం జరుగుతోంది. అనగా ఆమె శరీరమూ, మనస్సూ రతిని తీవ్రంగా కోరుతున్నాయన్నమాట. ఆ కోర్కె తీరగానే యోని యధాస్థితికి చేరుతుంది. అది స్త్రీల సహజప్రకృతే కనుక మీరు ఆందోళన పడక్కర్లేదు. లైంగికవైద్య శాస్త్రం చదవండి.

శీఘ్రస్ఖలనానికి, అంగవైఫల్యానికి ప్రధాన కారణం మీ ఆదుర్దా కావచ్చును. మనస్సు ప్రశాంతంగా ఉంచుకోండి. Ups and downs రతి నిర్వహణలో కూడా అప్పుడప్పుడు ఏర్పడతాయి. వాటిని పట్టించుకోనవసరం లేదు.

శీఘ్రస్ఖలనాన్ని అదుపుచేసుకునే ఆధునిక పద్ధతులు **కామశిల్పం, లైంగిక వైద్యశాస్త్రం, శీఘ్రస్ఖలనం** పుస్తకాలలో వివరించాము.

## మధ్యలో ఏం చేయాలి?

**మీ కామశిల్పం పుస్తకం చదివాను. రతియందు అఘాతమునకు అఘాతమునకు మధ్య 2 లేదా 3 నిమిషాలు విరామం సూచించారు. అదే నన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేసింది. కాని అది సాధ్యమా? స్త్రీ అలా ఒప్పుకుంటుందా? నాకు పరిచయం ఉన్న స్త్రీతో సంపర్కిస్తున్నపుడు మొదటి అంగప్రవేశంలోనే లోతుకల్లా అంగ ప్రవేశం అయి ఆపై తను హత్తుకుని వెంటవెంటనే అఘాతాలనిమ్మని చెప్పి తను అలా చేతులతో నా బస్తిప్రదేశమును ఆడింప జేసింది. నేను వెంటనే స్ఖలించే వాడిని తనుమాత్రం నాకు ఇంకా అవలేదు అనేది. ఆ రెండుమూడు నిముషాలు విరామంలో మగవాడు ఏం చేయాలి?**

**తమ సృష్టిరహస్యంలో శారీరక మానసిక భేదాలు చక్కగా తెలియజేసారు.**

**-ఆర్.ఎస్., కరీంనగర్.**

జ. అడగవలసిన ప్రశ్నే అడిగారు. స్త్రీ పురుష ప్రకృతుల్లోవున్న తేడా అదే! వేగంగా ఏకధాటిగా కదలికలు చేస్తే స్త్రీలకు భావప్రాప్తి త్వరగా కలుగుతుంది. కాని నెమ్మదిగా, మధ్యమధ్య విరామం ఇస్తూ సంఘాతాలిస్తేనే కాని పురుషుడు నిగ్రహించుకోలేడు.

మీరు రతి జరిపిన ఆ అమ్మాయి మానసికంగా, శారీరకంగా రతికి అప్పటికే సిద్ధమయి ఉంది. కనుక మీరు అంగప్రవేశం చేసిన వెంటనే తాళలేక తాను ఎదురు అఘాతాలివ్వటం మొదలు పెట్టింది. ఆమెకు మీతో రత్యనుభవం కొత్త కనుక కామోద్వేగాన్ని అణచుకోలేకపోయింది. కాని అలా వరసగా

కొద్ది రోజులు మీరు కలుసుకోవటం జరిగాక ఆమెను మీరు ముందుగా కొంతసేపు ప్రేరేపిస్తేనేగాని ఆమె రతికి సిద్ధపడని పరిస్థితి ఏర్పడుతుంది. అనగా అప్పటికి ఆరంభ వ్యామోహం ఉపశాంతించి ఆమె సాధారణ స్థితికి చేరుకుందన్నమాట. ఇక అప్పట్నుంచీ మీరుకొంతసేపు ఆమెను ప్రేరేపించాకగాని, లేదా కొంతసేపు అభ్యంతర రతిని నిర్వహించాక కాని ఆమెలో కామోద్రేకం పరాకాష్టకు చేరదు. అలా పరాకాష్టకు చేరితేనే కాని వేగంగా ఆఘాతాలిమ్మని స్త్రీలు కోరరు.

కాని పురుషుడో! నిరాఘాటంగా సంచలనాలు చేస్తూ, స్ఖలించకుండా పురుషుడు ఎక్కువసేపు రతిని నిర్వహించలేడు. ముఖ్యంగా స్ఖలనంపై అధిపత్యం సంపాదించే దాకా! కామశిల్పంలో చెప్పిన విధానాలు ఇందుకు సంబంధించినవే, ఆ టెక్నిక్ అభ్యసిస్తున్నపుడు రతిని అతి నెమ్మదిగానే నిర్వహించాల్సి ఉంటుంది. కాని ఆ భార్యనుంచి రతివేగంగా నిర్వహించమని ఒత్తిడివస్తే మాత్రం ఇంద్రియ నిగ్రహ ప్రయత్నం ఫెయిలవుతుంది.ఆ ప్రయత్నంలో భాగంగానే ఆఘాతానికి ఆఘాతానికి మధ్య విరామం ఇవ్వమని చెప్పడం జరిగింది. ఎవరికి వారు తమ అంగ నైశిత్యాన్ని (Sensitivity) ని బట్టి ఆ విరామం ఎంత ఉంటే బావుంటుందో నిర్ణయించుకోవాలి. కొందరికి 10-15 సెకన్లు పడితే కొందరు ఒకటి రెండు నిమిషాలు ఆగటం అవసరమవుతుంది. మొత్తం మీద ఆఘాతాలు నెమ్మదిగా, విరామంతో ఇవ్వటమే ముఖ్యాంశం.

ఆ విరామంలో మీరు మీ భాగస్వామిని ప్రేరేపించవచ్చును. కవ్వించే చేష్టలు, మాటలు ప్రయోగించవచ్చు. స్ఖలనమైపోతున్న భావం కలిగితే మాత్రం ఏ కదలికా లేకుండా నిశ్చలంగా ఉండిపోవాలి. కండరాల పట్లు సడలించి ఊపిరి గాఢంగా ముక్కునుంచీ, నోటి నుంచీ కూడా ఒదిలి పెట్టాలి. అలా చేయటం వల్ల కాబోతున్న స్ఖలనం కూడా ఆగుతుంది.

ఇలా కొద్దిరోజుల్లో స్ఖలనంపై అదుపు సాధించాక క్రమేణా ఆఘాతాల వేగం పెంచినా స్ఖలనం కాకుండా నిగ్రహించుకునే శక్తి లభిస్తుంది. అంత వరకూ మీ భాగస్వామి మిమ్మల్ని తొందర పెట్టకుండా నిగ్రహించుకోవాల్సింది. 'శీఘ్రస్ఖలనం' పుస్తకంలో మరో సులువైన పద్ధతికూడా సూచించాము. చదవండి.

## తిరిగి రాదా?

**నాకు మామూలుగా హస్తరతి అలవాటు ఉన్నది. అప్పుడప్పుడు వేశ్యల వద్దకు వెళ్ళేవాడిని. స్ఖలనం తొందరగా అవకుండా రతి ఎక్కువసేపు చెయ్యాలంటే ఏమిచేయాలి అని నేను మా ఫ్రెండ్సుని అడిగితే వారు మాత్రలు వాడమని సలహా ఇచ్చారు. తరువాత ఒకసారి ఆ మాత్రలు వాడి రతిలో పాల్గొనడానికి ఎంత ప్రయత్నించినా పాల్గొనలేకపోయినాను. ఆమెవద్ద చాలా ఫీల్ అయినాను.**

**తరువాత వారం రోజుల వరకు స్ఖలనం అవలేదు. వీర్యం రాలేదు. కాని నేను అంగాన్ని బాగా నలుపగా వీర్యం బయటకు వచ్చినది. తరువాత కొద్దిరోజులు పోయిన తరువాత మరల వేశ్యదగ్గరకు వెళ్ళినాను. ఆమె మొత్తం బట్టలు విప్పేసినా నా అంగము స్థంభించలేదు. ఆమెతో రతిలో పాల్గొనటానికి ప్రయత్నించగా అంగము స్థంభించకుండానే వీర్యం బయటకు వచ్చినది. ఇలా రెండుమూడు పర్యాయములు ప్రయత్నించి ఆ విధంగా విఫలం అయినాను. ఇప్పుడు అంగాన్ని బాగా మదిస్తే వీర్యం వస్తుంది. స్ఖలనం అవటం లేదు. సెక్సీగా ఉన్న స్త్రీని చూసినపుడు నాలో**


## ఈ దిగువ చోట్ల రాంషా-శిరీషా ప్రచురణలన్నీ దొరుకుతాయి

| | |
|---|---|
| **ఆసిఫాబాద్** | : ఎస్.దత్తాద్రి, RTC బుక్ స్టాల్, అదిలాబాద్ జిల్లా. |
| **హోసూరు** | : మిని బుక్ హౌస్, వినాయక గుడి పక్కన, నేతాజీ రోడ్ |
| **కామారెడ్డి** | : గౌతమ్ కుమార్, పాత బస్టాండ్ |
| **హస్నాబాద్** | : శ్రీ హనుమాన్‌సాయి బుక్‌స్టాల్, RTC బస్టాండ్ |
| **నిజామాబాద్** | : 1. శ్రీ దుర్గా బుక్‌హౌస్, RTC బస్టాండ్<br>2. లలితా బుక్‌స్టాల్, RTC బస్టాండ్ |
| **నల్గొండ** | : బి. కేశవరావు, భారత్ బుక్‌స్టాల్, Old బస్టాండ్ |
| **ముంబాయి** | : 1. శ్రీ సరస్వతి బుక్‌డిపో, వర్లీ బి.డి.డి చాల్ 106 ఎదుట<br>2. పి.యస్.కథిరేసన్, పోస్టాఫీస్ ఎదురుగా, భండార్కర్ రోడ్ |
| **భీవండి** | : శ్రీ కె. రాజకుమార్, నెం.102/ఎ,<br>ఆశిష్ టాకీస్ వద్ద, పద్మానగర్. |
| **వరంగల్** | : శ్రీ టి. మల్లేశం, కూరగాయల మార్కెట్ వీధి,<br>ఫోన్ : 2424294, 2423229 |
| **కరీంనగర్** | : గణేష్ బుక్‌స్టాల్, కళాభారతి ఎదురుగా, ఫోన్ : 241854<br>గణేష్ బుక్‌స్టాల్, RTC బస్టాండ్, ఫోన్ : 241854 |
| **సూరత్** | : సుప్రీమ్ బుక్‌స్టాల్, గిరిరాజ్ నగర్, లింబాయత్ |
| **రామక్రిష్ణాపూర్** | : డి. లింగయ్య, హిందూ ఏజెంటు |
| **ధర్మపురి** | : బండి శ్రీనివాస్, న్యూస్ ఏజెంట్ |
| **న్యూ కాండ్ల** | : K. Raju, Royal Cool Drinks,<br>Bapat Bazar, Shop 102 |
| **రాజాం** | : ఎస్. అప్పారావు, బస్టాండ్, రాజాం.<br>షాప్ నెం. 23, RTC బస్టాండ్, ఫోన్ : 2549341 |
| **బాబినా కేంట్** | : ములక్‌రాజ్, రైల్వే స్టేషన్ వద్ద |
| **కొహెడ** | : జి. భాస్కర్ పాన్ షాపు, బస్‌స్టాండ్ |
| **పాలకొల్లు** | : వెరైటి బుక్‌స్టాల్, బస్‌స్టాండ్ దగ్గర |
| **సంగారెడ్డి** | : శ్రీ సాయి బుక్‌హౌస్, ఆర్.టి.సి. న్యూ బస్టాండ్ |
| **బెల్లంపల్లి** | : సుభాష్ ఆటో స్టోర్స్, బెల్లంపల్లి |
| **చీరాల** | : ఎ.వి. నారాయణ, రైల్వే బుక్‌స్టాల్ |
| **రాయదుర్గ్** | : శ్రీ గజానన బుక్‌స్టాల్, Main Bazaar, ప్రా.<br>రామాంజనేయులు |
| **బెజ్జంకి** | : శ్రీ సత్యలక్ష్మి బుక్‌స్టాల్ & జనరల్ స్టోర్స్ |
| **సి.సి.సి.నస్పూర్** | : జి. మహేందర్, ఫోన్ : 08736 - 238984 |
| **మార్టూర్** | : ఎన్.ఎస్. కోటేశ్వరరావు, మెయిన్‌రోడ్ |
| **ఎమ్మిగనూరు** | : రాజాబుక్‌సెంటర్, RTC బుక్‌స్టాల్, ఎమ్మిగనూరు. |

కోరిక పుడుతుంది. అపుడు అంగం కొద్దిగా స్ఖలించి వెంటనే ముడుచుకు పోతుంది. హస్తరతి పూర్తిగా మానేసినాను. టాబ్‌లెట్స్ వల్ల నరముల బలహీనవడినవి అని నేను అనుకుంటున్నాను.

ఇప్పుడు మా పేరెంట్స్ ఈ సంవత్సరంలో నాకు మేరేజ్ చేద్దామని సంబంధాలు చూస్తున్నారు. ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు నేను ఆమెను పెళ్ళిచేసుకుని సుఖపెట్టలేను సరికదా! నేను సుఖపడలేను. ఇప్పటికే నా జీవితాన్ని తెలిసో తెలియకో పాడుచేసుకున్నానని కుమిలిపోతున్నాను. ఆమె జీవితాన్ని కూడా నరకం చేయలేను అని అనిపిస్తుంది.

నేను పోగొట్టుకున్న అంగస్థలనాన్ని మరలా తిరిగి పొందగలనా? వివాహము చేసుకొని నా భార్యతో సుఖమయ జీవితం గడపగలనా? అలా చేయాలంటే నేను ఏమి చేయాలి. నేను చేసిన తప్పును క్షమించి నా సమస్యకు పరిష్కారమార్గం తెలుపండి.

-వై.ఎస్., అంబాజీపేట.

జ. కొండనాలుక్కి మందువేస్తే ఉన్ననాలుక ఊడినట్లయింది మీ పని. పెళ్ళి అనే రాజమార్గం వుండగా దాన్ని వదిలి సానికొంపల్లో ప్రయోగాలు చేస్తే మీకే కాదు మీలాంటి యువకులందరికీ యిలాగే ఏదో అపజయమూ, అవమానమూ ఎదురవుతాయి.

లోపం మీరు వాడిన బిళ్ళలది కాదు. మీరా వేశ్యదగ్గర పడ్డ అవమానం మీ అజ్ఞాత మనస్సు (Subconscious) పై పనిచేసింది. ఈ అంతరాత్మ వ్యతిరేకత వల్లనే మీకు స్ఖలనం బందుఅయ్యింది. భయమేమీ లేదు. నిశ్చింతగా వుండండి. పెళ్ళి చేసుకున్నాక మామూలుగా స్ఖలనం అవుతుంది. (అపుడు మానసిక నిరోధాలేవీ ఉండవు కనుక)

యికపోతే అందమైన ఆడపిల్లల్ని చూసినపుడు మీకు కొద్దిగా విడుదల అవుతున్నది వీర్యం కాదు, అది రతిద్రవం. కనుక గాభరాపడకండి. ఇక ముందెన్నడూ వ్యభిచారం చేయకండి.

## అంగక్షోభ

**నా వయసు 20 సం॥లు. నా అంగం 2 అంగుళాల పొడవుతో చేతి బొటన వ్రేలి లావు ఉంటుంది. బీజాలు చిన్నగోళీకాయలంత వుంటాయి. నా ఆకారం మాత్రం 6 అంగుళాల పొడవు, బలమైన శరీరం. అంగం స్తంభించినపుడు మాత్రం 5 అంగుళాల పొడవు వుంటుంది. 4 సం॥రాల నుంచి నాకు హ.ప్ర. అలవాటు ఉంది. నేనింతవరకు ఎవరినీ కలువలేదు. నా అంగం ఇలా ఎప్పటి నుండి వుందో నాకు తెలియదు. ఎదుటి మనిషి ముఖంలోకి సూటిగా చూస్తూ మాట్లాడలేను. అసలు బాగా తెలిసిన వారైనా వాళ్ళు పలకరించిన మేరకే నేను జవాబు ఇస్తాను. తొందరా, టెన్షనూ ఎక్కువ. మొహమాటం కూడాను. తొందరగా అలసిపోతాను. నా మనసు చాలా సున్నితం. ఎవరన్నా ఒక మాట అంటే దాన్ని గూర్చే ఆలోచిస్తూ బాధపడుతుంటాను. ఆత్మన్యూనతా భావం, ఎవరు నావైపు చూచినా, నవ్వినా, మాట్లాడుకున్నా నేను వాళ్ళకు నపుంసకునిలా కనిపిస్తున్నానేమో, దాని గూర్చే మాట్లాడుకుంటున్నారేమో అని అనుమానంతో కుమిలిపోతున్నాను. ఎప్పుడూ, నా అంగం+బీజాలు చిన్నవి అని ఆలోచిస్తూ బాధపడుతుంటాను. ఒక క్షణం కడా మరచిపోలేను. అయితే స్త్రీతో రతి జరపగలనన్న ఆత్మవిశ్వాసం నాలో సడలలేదు. అనవసరమైన ఆలోచనలు చేస్తుంటాను. ఈ ఆలోచనలతో తల వేడెక్కి వెంట్రుకలు పల్చబడ్డాయి. (త్వరలో బట్టతల అవుతుందేమో). మీసాలు కూడా సరిగ్గా - అంటే గుబురుగా రాలేదు. ఇంత వరకు ఒక్కసారి కూడా మీసాలు తీయలేదు. తీస్తే మళ్ళీ రావేమోనని భయం. సేమ్ నా సమస్యేవున్న నా స్నేహితుడు మీసాలు తీస్తే సంవత్సరం అయినా ఇంకా మీసాలు రాలేదు.**

**ఏమైనప్పటికీ నా అంగం+బీజాలు పెరగ్గల అవకాశం ఉంటే సెలవిచ్చి పుణ్యం కట్టుకోండి. లేకపోతే నేనిలానే బాధపడ్తూ అవమానాలు భరించలేక ఎప్పుడో ఒకసారి చావవల్సిందేనా? మీరు "అభిసారికలో" నా ప్రశ్నలకు జవాబులు ప్రచురిస్తే నాకేకాక నాలాంటివాళ్ళకు చాలా మందికి మీ అమూల్యమైన సలహా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.**

**-ఆర్.కుమార్, ఖాజీపేట.**

జ. 'స్త్రీతో రతి చెయ్యగలను' అన్న ఆత్మవిశ్వాసం మీకు ఉన్నప్పుడు అంగం సైజు గురించిన ఆత్మన్యూనత ఎందుకండీ? ఈ రెండూ పరస్పర విరుద్ధమైన భావాలు. స్తంభించిన అంగం నాలుగు లేక నాలుగున్నర అంగుళాలుంటే చాలు. ఆ పైన ఎంత ఉన్నా ఒకటే.

రౌతుకొద్దీ గుర్రమని సామెత. గుర్రం ఎంత మంచిదైనా రౌతు అసమర్థుడైతే ఆ గుర్రం కొరగానిదవుతుంది. అవునా? అంగం ఎంత ఉన్నా దాన్ని ప్రయోగించడం చాతకాని వాడు అసమర్థుడు కాడా? వాడి భార్య దుఃఖించదా? ప్రపంచంలో అందరి అంగాలూ ఒకే సైజులో ఉండవు. అలాగే యోనులన్నీ ఒకే ప్రమాణంలో ఉండవు. ఏ దంపతులను పరిశీలించినా వారిలో అంగప్రమాణ విషయంలో కాని, భావప్రాప్తికి పట్టే కాలంలోగాని,


**ఈ దిగువ అభిసారిక బ్రాంచిల ద్వారా పాఠకులు సెక్స్‌కౌన్సిలింగ్ ఇన్ఫెర్టిలిటీ కౌన్సిలింగ్‌లు పొందవచ్చును.**

**హైదరాబాద్**

**డా॥ టి. కళావతి, డా॥ టి. కృష్ణమాచారి**
**అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్**
**1-11-141, స్టీఫెన్స్ స్కూల్ వెనుక,**
**బేగంపేట, హైదరాబాద్ - 16**
**(శ్యామ్‌లాల్ బిల్డింగ్ బస్టాపులో సిటీబస్ దిగాలి)**
**ఫోన్: 040 - 2776 7820**

**మెట్‌పల్లి**

**డా॥ జి. రాజరత్నాకర్,**
**అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్**
**రాజకళామందిర్ వద్ద, (ఫోన్ :2225422)**

**జగిత్యాల**

**డా॥ జి. ధనుంజయ**
**అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్, రాంబజారు,**
**(ఫోన్:222567)**

**ముంబాయి**

**శ్రీ అల్లె నారాయణ**
**వర్లీ బి.డి.డి. చాల్ నెం.60, రూమ్:27**
**1వ అంతస్తు, ముంబాయి - 400 018.**
**అభ్యుదయ బ్యాంకు ప్రక్కన**
**(బావన్‌చాల్ బస్‌స్టాప్‌లో సిటీబస్ దిగాలి)**
**ఫోన్ : (022) 490-3945**

## సగం ధరకే పాత బంగారం

మా వద్ద ఈ దిగువ పాత అభిసారికలు లభిస్తాయి. వాటి ఖరీదు ఎమ్.ఓ. చేస్తే పోస్టు ఖర్చులకు వి.పి.పి.గా పంపిస్తాము.
మనియార్డరు ఫారం అడుగున
ఏ సంవత్సరం 'పాత బంగారం' కావాలో స్పష్టంగా వ్రాయండి. పోస్టేజి ఒక సెట్టుకి సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్‌లో రు.10. రిజిష్టర్డులో అయితే రు. 25 అదనం. ఆపై ప్రతి సెట్టుకీ రు. 8 పోస్టు ఖర్చులు అదనం.

కొరియర్‌లో పంపాలంటే మీ ఫోన్ నంబరు తప్పని సరిగా రాయండి. కొరియరు ఖర్చు ఒకొక్క సెట్టుకి రూ.15/- పంపండి.

| | | |
|---|---|---|
| 1998 సెట్ | రు. 25 | కొద్దిగా ఉన్నాయి |
| 1999 సెట్ | రు. 25 | |
| 2000 సెట్ | రు. 25 | |
| 2001 సెట్ | రు. 25 | |
| 2002 సెట్ | రు. 40 | |

**రాంషా-శిరీషా పబ్లికేషన్సు**

**40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట - 533 440**

భావసాంద్రతలో కాని, విభేదం ఉంటుందని వాత్స్యాయనుడు సెలవిచ్చే ఉన్నాడు. సుమారు నూటికి నలుగురు మాత్రం అన్నింటా సమానంగా ఉంటారు. మిగతా 96 మందికీ ఆ అదృష్టం పట్టదనేగా అర్థం. వాళ్ళెవ్వరూ కాపురాలు చేసుకోవటం లేదా? శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలని ఓ మోస్తరు తేడాపాడాలను రతి విధానాలలో సర్దుబాట్లు చేసుకోవటం ద్వారా సవరించుకోవచ్చు. స్వల్పమైన తేడాలకు సర్దుబాట్లే అవసరం లేదు.

భారతీయుల సగటు అంగప్రమాణం ఎంత ఉంటుందో. మీ అంగం అంతకన్నా అరంగుళం పెద్దదే ఉంది. కనుక అనవసరపు ఆందోళనలు పెట్టుకోకండి. ఊరంతా అంగం ఎగ్జిబిషన్‌కే తప్ప సిసలు కార్యానికి పనికిరాదు.

మీ గురించే నిత్యం ఆలోచిస్తూ కూచోవడానికి ఇతరులకేం పనులుండవా ఏమిటి? వాళ్ళు మీ గురించి ఏం ఆలోచిస్తున్నారో అని మీరే బుర్రబద్దలు కొట్టుకుంటున్నారు కాని వాళ్ళు నిజంగా ఆలోచించరు. మీరలా తలదించుకుని ఆత్మన్యూనతతో కృంగిపోయే కొద్దీ చూసిన వాళ్ళు కూడా మీలో ఏదో లోపం ఉందనీ, తప్పు పనేమైనా చేసారేమోననీ అనుకుంటారు. చెయ్యని తప్పుకీ, లేని లోపానికీ మీరెందుకు భయపడాలి? అవమానపడాలి?

అనుకూలంగా ఆలోచించటం అలవాటు చేసుకోండి బాబూ. లోపం ఉందని మీరు భావిస్తున్నంత కాలం మీకు ఆత్మ విశ్వాసం కలగదు. మీకున్నది లోపం కాదని మా హామీ. అంగం పొడవుకీ మనిషి పొడవుకీ సంబంధం లేదు. అలాగేమీసాలు రాకపోవడానికి కారణం కూడా మీ శరీరతత్వమే కాని గ్రంథుల దోషం కాదు.

అంగస్తంభనం సక్రమంగా జరుగుతోంది కనుక బీజాలు చిన్నవనే సమస్యలేదు. ఒకసారి వీర్యం పరీక్ష చేయించుకోండి. అందులో కణాలు ఉన్నట్లయితే సంతానం విషయంలో కూడా మీరు నిశ్చింతగా ఉండొచ్చు.

## పేగుకి అల్సర్

**నాకు 18 సం॥ల వయస్సు. రెండు సం॥లుగా ఎడమవైపు ఛాతీలో నొప్పి వస్తున్నది. అప్పుడు శ్వాసపీలిస్తే ఇంకా నొప్పి లేస్తుంది. నొప్పి 1 ని॥ మాత్రమే ఉంటుంది. వస్తూపోతూ ఉంటుంది. ఈమధ్యనే MBBS డాక్టరుగారికి చూపించుకుని ఎక్స్-రే తీయించుకున్నాను. డాక్టరు ఆ రిపోర్టును చూసి లోపలి ప్రేగుకి పుండు అయిందని, కారం, నూనె, ఉప్పు, పులుపు వాడవద్దని చెప్పారు. ఎందువల్ల వచ్చిందని అడిగితే ఎక్కువ ఆలోచించటం, సున్నితమైన మనస్తత్వం వల్ల వస్తుందని చెప్పారు. ఆ రిపోర్టు మీకు పంపిస్తున్నాను. తగిన మందులు చెప్పగలరు.**

**-పాఠకుడు**

జ. చిన్నపేగులోని మొదటి 10 అంగుళాల భాగానికి డుయోడినమ్ అనిపేరు. ఈ బాగంలో పుండు పడినట్టుగా మీరు పంపిన రిపోర్టుని బట్టి తెలుస్తుంది.

తిన్న అన్నం జీర్ణం అవటంకోసం జీర్ణకోశంలో తయారయ్యే ఆమ్లాలు మరీ ఎక్కువగా ఊరటంవల్ల జీర్ణాశయంలోకాని పేగుల్లోకాని పుండు పడుతుంది. అనగా పేగు గోడలను ఆ ఆమ్లం తినివేస్తుందన్నమాట. పేగు గోడలు నిత్యం ఆ ఆమ్ల వాతావరణంలోనే

The Illustrated

**Dictionary**
**of**
**Sexology**




by
**Dr. DVR Poosha**

**Rs. 150 only**
(incl. of postage)

***"...a boon to all those who are interested in Human Sexuality.. not only to practitioners but also to general public ... one of the best works in human sexuality by an Indian."***

**-Dr. D. Narayana Reddy**
Chairman, Council of Sex Education and Parenthood International

**Ramsha-Sirisha Publications,**
**40, Indl. Estate,**
**SAMALKOT - 533 440.**
**E.G.Dt. A.P.**
Ph: 0884-2327454
www.sexualcounselling.com/publications.htm

## తెలుగులో 'లా' బుక్స్

| | |
|---|---|
| హిందూ లా | రు. 100/- |
| పంచాయతిరాజ్ చట్టం | రు. 250/- |
| విల్లు రాయటం ఎలా? | రు. 60/- |
| డాక్యుమెంట్సు రాయటం ఎలా? | రు. 60/- |
| పంచాయతీసెక్రటరీ రూల్సు | రు. 50/- |

ఇంకా మరిన్ని 'లా' బుక్స్ కలవు
మీ ఆర్డర్లు పంపాల్సిన చిరునామా:

**శ్యామలా పబ్లికేషన్స్**
టి.టి.డి. మండపం వీధి,
కాకినాడ-1 ☎ 2375208


ఉంటున్నాఒకోసారి ఆమ్లం రాశి ఎక్కువై పోవటంతో పేగు గోడల పొరలు ఇంక




ఏమాత్రమూ నిలదొక్కుకోలేకపోతాయి. అప్పుడే పుండు ఏర్పడుతుంది. మామూలు వ్యక్తుల్లో తయారయ్యే ఆమ్లం కంటే మీ కడుపులో ఏర్పడే ఆమ్లం దాదాపు రెట్టింపు ఉంటుంది. ఈ ఆమ్లాలే తేన్పువల్ల గొంతుకు దాకా తన్నుకువచ్చి గుండెల్లో మంటపుడుతుంది. గొంతుకెక్కుతుంది.

అన్నం తిన్న వెంటనే ఈ ఆమ్లాలు అన్నాన్ని జీర్ణం చేసుకునే పనిలో పడతాయి. కాబట్టి కడుపులో మంట ఉండదు. జీర్ణం అయిపోయిన వెంటనే మళ్ళీ మంట మొదలు! అందుకే అల్సరు పేషెంట్లు కడుపు ఖాళీగా ఉంచుకోకూడదని చెబుతారు.

అలా పుండు ఎందుకు పడుతుందీ అంటే కారణాలు అనేకం - ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అయ్యే పరిస్థితి దేనివల్ల కలిగినా అది అల్సరుకి దారితీస్తుందని చెప్పుకోవాలి. అందుకే మీ డాక్టరుగారు స్ట్రెస్‌వల్ల (అధికమైన మానసిక వత్తిడివల్ల) అలా రావచ్చని చెప్పారు. Stress వల్ల కొందరికి బి.పి. పెరుగుతుంది. కొందరికి తలనొప్పి వస్తుంది. మీలాంటి కొందరికి జీర్ణ ఆమ్లాలు ఎక్కువై అల్సరు ఏర్పడుతుంది. డుయోడినల్ అల్సరు వంశపారంపర్యంగా కూడా వస్తుంది. సిగరెట్ కాల్చటంవల్ల వస్తుంది.

అల్సరుకి ఎంత త్వరగా చికిత్స తీసుకుంటే అంత మంచిది. మీ డాక్టరుగారు మీకు రాసిన మందులే వాడుకోండి. వాటితోపాటు ముఖ్యంగా పాటించాల్సిన నియమాలున్నాయి:

1. కాఫీ, టీలు, సిగరెట్, ఆల్కహాలు - వీటి జోలికి పోవద్దు.

2. కారం, ఘాటు, పులుపు ఎక్కువగా పదార్థాలు - లవంగాలు, దాల్చినచెక్క మసాలా పదార్థాలు తీసుకోవద్దు.

3. ఆదరాబాదరాగా అన్నం మింగెయ్యకూడదు. స్థిమితంగా నమిలి తినాలి.

4. తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలు ఆరారా కొద్దికొద్దిగా తినటం మంచిది.

5. వాటితోపాటు విటమిను మాత్రలు కూడా తీసుకోవటం మంచిది.

6. నొప్పిబాగా ఉన్నప్పుడు డాక్టరు సలహాపై ఏంటాసిడ్సు, ఏంటీ స్పాస్మోడిక్స్ (ఉదా: డైజీన్ జెల్, అగరాల్ జెల్) వాడుకుంటే మంచిది. అన్నిటికన్నా ముఖ్యం ప్రశాంతంగా, స్థిమితంగా ఆలోచించటం! అన్నిటికీ ఆందోళన పడిపోవటం మంచిది కాదు. కొంత ప్రయత్నం మీద ఆందోళనలు, అతి ఆలోచనా మానుకోవచ్చును. ప్రాణాయామం, ధ్యానం అలవర్చుకోండి.

## భరిస్తుందా?

**స్త్రీకి వీర్యం విడుదల కాదు కాబట్టి రతిలో ఆమెకు తృప్తి కలగదు అన్నారు. కొంత వరకూ యిది నిజమే అనిపిస్తుంది. అయితే స్త్రీలు ఎంతమంది పురుషులను కలిసినా తృప్తి పొందనే పొందరు అంటున్నారు కదా! ఒక స్త్రీ యోని కండూతితో ఎంతమంది పురుషులతో రతిలో పాల్గొనవచ్చు? వరుసగా 100మంది పురుషులను స్త్రీ భరించగలదా?**

జ. "స్త్రీకి వీర్యం విడుదల కాదు కాబట్టి ఆమెకు తృప్తి కలగదు" అనేది నిజం కాదు. పురుషుడికి భావప్రాప్తి, వీర్య స్ఖలనమూ ఏకకాలంలో జరుగుతాయి. కాబట్టి వీర్య స్ఖలనం వల్లనే రతి తృప్తి (భావప్రాప్తి) కలుగుతుందని పూర్వం అనుకునే వారు. ఇప్పటికీ ఈ శాస్త్రంలో ప్రవీణులకి తప్ప మిగతా వారికి అది నిజంకాదని తెలియదు. స్ఖలనం లేని భావప్రాప్తి, భావప్రాప్తి లేని స్ఖలనమూ జరిగే సందర్భాలు చాలా ఉన్నాయి. కనుకనే ఈ రెండూ వేర్వేరని ధృవపడింది. దీని సారాంశం ఏమిటంటే భావప్రాప్తి (తృప్తి) స్త్రీ పురుషులిద్దరికీ కలుగుతుంది. కాని పురుషుడిలో భావప్రాప్తితో పాటు వీర్య స్ఖలనం కూడా అదే సమయంలో జరుగుతుంది. తృప్తికి ప్రమాణం స్ఖలనం కాదు.

గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కుదామనుకునే మహాతల్లులెవరో తప్ప మరే స్త్రీ 100 మందిని భరించలేదు. 'యోని కండూతి' అనేది ప్రస్తుత విజ్ఞానం తిరస్కరించిన పదం. స్త్రీలకు యోని


# అడగండి చెబుతాను



వెల రు. 7
మార్కెట్లో ఉంది...

పాఠకులు తరచుగా అడిగే సెక్సు సమస్యలకు
సందేహాలకు జవాబులతో

అభిసారిక ఏజంట్లందరి వద్దా దొరుకుతుంది.
మీ ఊళ్ళో దొరక్కపోతే మీ ఏజంటుని
తెప్పించమని అడగండి.

**రాంషా-శిరీషా పబ్లికేషన్స్,**
**40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట.**

కండూతి ఉంటుందని వాత్స్యాయనుని పూర్వీకుల నమ్మకం. ఆమెకూ పురుషుడిలాగే కామవాంఛ ఉంటుందని నేటి శాస్త్రం తేల్చిన సత్యం. ఆ కామవాంఛ తృప్తి పొందడానికి సమర్థుడైన ఒక పురుషుడు చాలు. సంఖ్యాబలం కాదు. సామర్థ్యం ముఖ్యం.

## ఎందుకు చనిపోతాయి?

**నేను మీ అభిసారిక పత్రికలో చదివాను. అందులో ఒక చోట వీర్యకణాలు చనిపోతాయని వ్రాసారు. ఏ కారణంవల్ల చనిపోతాయి. ఎన్ని మిలియన్లు ఉండాలి? కణాలు చనిపోతే సెక్స్ బలహీనత ఏర్పడుతుందా? ఇంకా ఏ రకమైన సమస్యలు ఎదురవుతాయి? వీర్య పరీక్ష ఎక్కడ చేస్తారు.**

**-వై.కె., ఆర్.ఆర్.డిస్ట్రిక్ట్.**

జ. నిజానికి వీర్యంలో ఒక్కకణం ఉంటే చాలు గర్భం రావడానికి. కాని మిల్లీలీటరుకి సుమారు 400 లక్షల కణాలపైబడి ఉంటేకాని గర్భం సులభంగా రావటం లేదు. కణాల సంఖ్య తగ్గే కొద్దీ సంతానావకాశాలు తగ్గుతాయి. కణాల సంఖ్య ఒక్కటే బాగా ఉంటే సరిపోదు. వాటి చలనశక్తి ఉండాలి. వీర్యంలోనూ, బీజ వాహికలోనూ దోషాలు ఉండకూడదు. ఇలాంటివే ఎన్నో పరిస్థితులు అనుకూలిస్తేనే కాని గర్భం రాదు.

వీర్యకణాలు చనిపోయాయి అని రిపోర్టు వచ్చినవన్నీ చనిపోయినట్టు అనుకోడానికి వీల్లేదు. కదలలేని కణాలు కూడా అందులో ఉంటాయి. ఎపిడిడిమిస్‌లో పరిపక్వం కాకుండానే వీర్యకణాలకు హాని కలిగించే విషపదార్థాలుండవచ్చును. వాటికి పోషకాహారం లోపించవచ్చును. బీజాలకు సోకిన వ్యాధి కారక సూక్ష్మజీవులు వీర్యకణాలను కూడా చంపి వేయవచ్చును.

వీర్యంలో చనిపోయిన వీర్యకణాలున్నంత మాత్రాన ఏ మగవాడికి నపుంసకత్వం కాని, ఇతర దోషాలుకాని కలగవు. ఎటొచ్చీ సంతానం కలగడం కష్టమవుతుంది.

రక్త పరీక్ష, మలమూత్ర పరీక్షలు చేసే లేబరేటరీలన్నిటిలోనూ వీర్యపరీక్షలు కూడా చేస్తారు. ఈ పరీక్ష చేయించుకోవడానికి కనీసం 2-3 రోజుల ముందునించీ నిగ్రహం పాటించాలి. అలా అని మరీ రోజుల తరబడి నిగ్రహించుకుని ఆ తరువాత వీర్య పరీక్ష చేయించుకున్నా చచ్చిన కణాలు ఎక్కువ కనబడతాయి.

## గర్భసంచి తీసేస్తే ఎలా?

**నాకు గర్భసంచీ కంతానికి పుండు పడిందని డాక్టర్లు చెప్పారు. గర్భం తీసేస్తే కాని లాభం లేదన్నారు. రెండుసార్లు కాల్చినా తగ్గలేదని, కనుక ఆపరేషన్ తప్పదంటున్నారు.**

**మీ పత్రికలు చదువుతుంటాము. గర్భకోశం తీసివేస్తే ఇక బహిష్టులు కారని తెలుసు. కాని బహిష్టు ద్వారా చెడురక్తం బయటకు పోకపోతే దాంపత్య సుఖంలో ఏమైనా తేడాలు వస్తాయా? ఆపరేషన్ తప్ప వేరే మార్గమేమీ లేదా? నాకు ముగ్గురు పిల్లలున్నారు. రెండున్నర సం॥ల నుండి ఎడతెరిపి లేకుండా వైట్ అవుతోంది. దయచేసి నా సమస్యకు సరైన పరిష్కారం తెలుపగలరని కోరుతున్నాను.**

**-ఆర్., అనంతపురం.**

జ. గర్భకోసం తీసేసినంత మాత్రాన మీకు యితర ఇబ్బందులేం రావు. మీ ఇద్దరిలో ఎవరికీ సెక్సు సుఖానికేమీ లోపం ఉండదు. ఇంక చెడురక్తం అంటారా? అది మీ అపోహ మాత్రమే. బహిష్టులో పోయే రక్తంలో గర్భసంచీ లోపలి పొర, ఇతర టిస్యూలు, అన్నీ కలిసి ఉంటాయి. కాబట్టి మలినంగా కనిపిస్తుంది. గర్భసంచియే లేనప్పుడు అందులో పొర, రక్తమూ సమస్య ఏర్పడనే ఏర్పడదు. 40 ఏళ్ళు దాటాక ముట్లు ఎగించిన వాళ్ళందరి రక్తమూ కుళ్ళిపోయి ఉంటుందా ఏం? వాళ్ళందరూ ఆరోగ్యంగా ఉండటం లేదా? అలాంటి దురభిప్రాయాలకు చోటు ఇవ్వవద్దు. గర్భాశయం తొలిగించాక బహిష్టుబాధ తప్పింది కదా అని సంతోషించండి. మీ కామవాంఛలో కాని, రత సంతృప్తిలో కాని, ఏ విధంగానూ మార్పులు రావు. దానికి సంబంధించిన అవయవాలూ, గ్రంధులూ వేరే ఉన్నాయి. ఈ ఆపరేషన్‌లో వాటిని తొలగించారు.

చాలా మంది మాతృత్వ కారణమైన గర్భసంచీ తొలగించే సరికి డీలాపడిపోతారు. ఆడతనమే పోయినట్లు బాధపడతారు. నిజానికి ఈ అభిప్రాయం సరికాదు. ఎందుకంటే స్త్రీత్వం కలిగించే అంగాలు వేరు. ఎటొచ్చీ ఇక పిల్లలు పుట్టరు.

నన్నడిగితే కొన్ని రకాల లాభాలున్నాయి. హిస్టిరెక్టమీ వల్ల. ఉదాహరణకి రక్తం నష్టం ఉండదు కనుక ఎనీమియా రాదు. ఐరన్ మాత్రలు కొద్దిరోజులు తీసుకోగానే ఎంతోశక్తి పుంజుకుంటారు. పిల్లలు పుడతారన్న భయం లేదు కనుక స్వేచ్ఛగా దాంపత్య జీవితం అనుభవించవచ్చు.

ఇంతకీ ఇదంతా హిస్టిరెక్టమీ మీకు అవసరమైనప్పటి మాట! మరో డాక్టరు చేత కూడా టెస్టు చేయించుకోండి.

## వెజినస్ మస్

**నాకు ఈ మధ్యనే వివాహమైనది. నా వయసు 29 సం॥లు. నా భార్య వయస్సు 19**





**విడుదలైంది!**

రూ. 40/-

# వాత్స్యాయన కామసూత్రాలు

జగద్విఖ్యాతమైన ఈ గ్రంథాన్ని మహర్షి వాత్స్యాయనుడు సుమారు రెండువేల సంవత్సరాల క్రితం వ్రాశాడు. ప్రతి దంపతులకీ అవసరమైన లైంగిక రహస్యాలెన్నో యిందులో ఉన్నాయి. స్త్రీ పురుష జననాంగ బేధాలు, ముద్దులు, కౌగిలింతలు, రతి విధానాలు, ఉపరతి, ముఖరతి... మొ॥ అంశాలపై వాత్స్యాయనుని సలహాలు చదవండి. ఈ గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదివి ఆకళింపు చేసుకుంటారనీ, తద్వారా తమ దాంపత్య జీవితాలలో సుఖ సంతృప్తులను పొందుతారనీ ఆశిస్తున్నాము.

తప్పక చదవండి...

సం॥లు. మేము శోభనం రోజు రాత్రి అలసి పోయి ఉన్నామేమో మామూలుగా పడు కున్నాము. తరువాత రాత్రి కలయికకు వీలు కాలేదు. అంటే ప్రయత్నించినా అంగ ప్రవేశం కాలేదు. మరునాడు లేడీడాక్టరుకి చూపితే కన్నెపొర తొలగించాలి అన్నారు. ఆపరేషన్ చేసినారు. 5 రోజుల రెస్టు తరువాత తిరిగి ప్రయత్నించినా ఆమె ఉద్రిక్తురాలగు చున్నది కాని అంగప్రవేశమునకు ఏ మాత్రం అవకాశం లేకుండా పోయినది. మేమిరువురము కొత్తే కాబట్టి మా మిత్రుని (వివాహితుడు) సలహా అడిగితిని, విధానంలో ఏమైనా లోపమని, అతను చెప్పిన విధానము అవలం బించితిని. అయినా లాభము లేకపోయినది.

మరలా **Family Doctor (Male)** నకు చూపించితిని. అతడు ఆమెలో **Frigidity** కలదని **Harmone Injections course** తీసుకోవాలని చెప్పినాడు. అదే విధముగా రెండుమూడు ఇంజక్షన్లు తీసుకొన్ననూ లాభము లేకపోయినది. ఈ లోపుగా ఆషాఢ మాసం వచ్చిన కారణమున పుట్టింట దిగబెట్టితిని.

ఇక నా బాధ అంతా ఎందుకిట్లు అయినదని? ఆమె యోనిద్వారము వ్యాకోచము చెందుటలేదు. అసలు తడిమి చూచినను తెలియుట లేదు. ఇందుకు విశదముగా తెలియచేయు ఫోటోలుగాని వివరణగాని వంపగోరెదను. ఏయే విధానములను అవలంబించవలెనో **(Poses with figures if possible)** పంపవలెను.

ఇక రెండవ సంగతి. ఆమె బ్రెస్ట్‌కూడా చిన్నపిల్లల మాదిరిగా నున్నవిగాని ఏమాత్రం పెరగలేదు. నూనూగు మీసములున్నవి. గొంతుక కొంచెము బొంగురుగా ఉన్నది. ఇవన్నియు చూచిన నాకేదో భయముగా ఉన్నది. ఆమెలో స్త్రీత్వము తక్కువేమిటో? అట్లయిన నేనేమి చేయవలయును? వారి తల్లిదండ్రులకు కాని నా తల్లిదండ్రులకు కాని ఈ విషయము ఇంత వరకు తెలియపరచ లేదు. మరల సెప్టెంబరులో కాపురమునకు వచ్చులోపల ఏదో తేలవలయును. అందు వలన నా యందు దయయుంచి వెంటనే మీ అమూల్యమయిన సలహాను ఏదైనా పుస్తకములుగాని, ఫోటోలుగాని పంపవలెను. దానికి ఎంత ఖర్చయినా భరిస్తాను. మాది మామూలు సంసారముగా మారిన అదే పదివేలు. లేనిచో నా భార్య నన్ను వేరుగా తలచవచ్చును. దుర్భాగ్యవశమున సంతానము కలుగకపోయిన అప్రతిష్టలు. అందువలన వెంటనే జాబుర్రాయవలెను.

**-యం., సిరిసిల్ల.**

జ. మీ కుటుంబ వైద్యుడు చెప్పిన ఫ్రిజిడిటీ (జడత్వం) ఉన్నా, లేకున్నా డైలేషన్ అయిన తర్వాత అంగ ప్రవేశానికి ఏ అవరోధమూ లేకుండా ఉండాలికదా! బహుశా ఆకస్మిక బీజవాహికా సంకోచం (వెజైనిస్మస్) జరుగుచున్నదని మా అనుమానం.

ఏమైనా యోనిప్రదేశం గురించి తగు విజ్ఞానం మీకున్నూ లేకపోవటంవల్ల సంధానం అసాధ్యమై ఉండొచ్చు.

యదార్ధ పరిస్థితి ఏమిటో మీ ఉత్తరాన్ని బట్టి నిర్ణయించటం సాధ్యం కాదు. కనుక మీ దంపతులిద్దర్నీ ఒకసారి మా కార్యాలయానికి రమ్మని కోరుతున్నాం.

ఈలోగా మీకు కొంత కామశాస్త్ర పరిజ్ఞానం కలగడం కోసం, మేము ప్రచురించిన **సృష్టిరహస్యం, దాంపత్య రహస్యం, ప్రణయకళ, కామవాంఛ** అను పుస్తకాలను చదవవలసిందిగా కోరుచున్నాం.

## బీజవాహిక లేని స్త్రీలుంటారా?

**బీజవాహిక లేకుండా పుట్టిన స్త్రీలుంటారా? అలాంటి స్త్రీలకు కూడా కాన్పులు కలిగే అవకాశం ఉందా?**

**-వై.ఎస్., కర్నూలు**

జ. బీజవాహిక లేకుండా పుట్టేస్త్రీలు, గర్భాశయం లేకుండా పుట్టే స్త్రీలు లేకపోలేదు. మొదటి రకం స్త్రీలకు సర్జెన్లు కృత్రిమ బీజవాహికను సృష్టించటం జరుగుతోంది. గర్భోత్పత్తి జరగాలంటే గర్భాశయం ఉండి తీరాలి. బీజవాహిక లేకపోయినా గర్భాశయం గల స్త్రీలకు గర్భధారణావకాశా లున్నాయి. అయితే అయితే బీజవాహిక లేకుండా పుట్టే స్త్రీలలో నూటికీ తొంభై రెండు మందికి గర్భాశయంకూడా ఉండదు. మిగిలిన ఎనిమిది మందికీ గర్భాశయం వున్నందున జరగబోయే గర్భాధారణకు అవకాశం ఉండేటందుకుగాను దానిని జాగ్రత్తగా కాపాడటం అవసరం. కృత్రిమ బీజవాహికను సృష్టించినా సృష్టించక పోయినా కృత్రిమ గర్భధారణ విధానాల ద్వారా గర్భోత్పత్తిని అలాంటి స్త్రీలకు కలిగించ వచ్చును. బీజవాహిక సవ్యంగా వున్నా కొందరు స్త్రీలకు గర్భాశయం వుండదు. అలాంటివారి బీజవాహిక చాలా లోతుగా ఉంటుంది.

గర్భాశయం బాగుండికూడా బీజవాహిక


## సైకో-సెక్స్ కౌన్సిలింగ్ క్లినిక్

**హస్తప్రయోగం, శీఘ్రస్థలనం, రతియందు ఆసక్తి లేకపోవటం, స్తంభన వైఫల్యం, నిద్రాస్కలనాలు, అసహజకామ ప్రవర్తన, దాంపత్య సమస్యలు, సంతానం లేకపోవడం, స్త్రీల సెక్స్ సమస్యలు, సందేహాలు కలవారు తగు చికిత్స, సలహాలు, కౌన్సిలింగ్‌కై ఈ దిగువ అడ్రస్‌లో స్వయంగా సంప్రదించగలరు.**

ప్రతిదినం మీకోసం...

**డా॥ జి. రాజరత్నాకర్**

సైకో-సెక్స్ కౌన్సిలింగ్ క్లినిక్

వ్యవసాయ స్టేట్ బ్యాంక్ (ADB) ప్రక్కన, చైతన్య నగర్, మెట్‌పల్లి.

✆ : 08725-225422

★ ఆదివారము సెలవు ★

*సంప్రదించు వేళలు :* ఉ. 9 గం॥ల నుండి రా. 8 గం॥ల వరకు

**మేరిటల్ కౌన్సిలింగ్, సెక్స్ ఎడ్యుకేషన్, బిహేవియర్ మాడిఫికేషన్, పర్సనాలిటి డెవలప్‌మెంట్, శీఘ్ర స్ఖలన నిగ్రహం, జ్ఞాపకశక్తి శిక్షణ, రిలాక్సేషన్, యోగశిక్షణ తరగతులు ప్రతిరోజు డా॥ జి. రాజరత్నాకర్‌గారు నిర్వహిస్తారు. వచ్చేముందు అపాయింట్‌మెంట్ తీసుకుని రావాలి. మీ పేరు, వివరాలు రహస్యంగా ఉంచబడతాయి.**

సవ్యంగా లేని పందొమ్మిది మంది స్త్రీలకు డాక్టర్ వర్డ్ కృత్రిమ బీజవాహికలను అమర్చారు. అందులో నలుగురు గర్భవతులైనారనీ, తొమ్మిది నెలలూ బిడ్డను మోసి సవ్యంగా పురుడు పోసుకున్నారనీ సదరన్ మెడికల్ జర్నల్ ఏనాడో వ్రాసింది. కనుక గర్భాశయం వుంటే బీజవాహిక లేకపోయినా గర్భోత్పత్తికి అవకాశం ఉంది.

మెడికల్ లిటరేచర్‌లో ఇలాంటివి ఎన్నో గర్భధారణల గురించి రికార్డయింది. అందులో 83 శాతం స్త్రీలు గర్భాన్ని ధరించి దాదాపు అందరూ నెలలు నిండిన తర్వాత సజీవులైన పిల్లల్ని కన్నారు. అందులో 50 శాతం మందికి బీజవాహికలోంచి మామూలుగానే పురుళ్లు రావటం జరిగింది. మిగతా వారికి సిజేరియన్ చేసి బిడ్డల్ని తీయవలసి వచ్చింది.

## హైడ్రోసిల్

నా వయస్సు 20 సం॥లు. నా వృషణాలు పెద్దగా ఉండటంచేత ఒకసారి డాక్టరు దగ్గరకు వెళ్ళాను. హైడ్రోసిల్ ఉంది, కావున ఆపరేషన్ చేయాలి అన్నాడు. నేనెలా నమ్మను? చిన్నవయసులోనే (రతి జరుపుకోకముందే) ఆపరేషన్ అంటే భవిష్యత్తులో జీవితమందు నష్టం కలుగవచ్చునేమో అని భయం. మీ సలహా పొందేవరకూ ఆపరేషన్ చేయించుకోను. ఆపరేషన్ తర్వాత బలమైన ఆహార పదార్థాలు తినవచ్చునా సంసారమునకు, భవిష్యత్తుకు ఏమైనా నష్టముందా? మోటర్‌సైకిల్ డ్రైవింగ్‌కు ఏమైనా ఆటంకం ఉందా? తెలుపగలరు.

హైదరాబాద్‌లో ఆపరేషన్ లేకుండా హైడ్రోసిల్ తొలగిస్తారని విన్నాను. అది మంచిదా? కాదా? తెలియపరచగలరు.

జ. ఆపరేషన్ చేయించుకోవడమే మంచిది. దీనివల్ల మళ్ళీ హైడ్రోసిల్ రాదు. ఇతర పద్ధతులు అంత మంచివికావు. ఆపరేషన్‌వల్ల సంసార భవిష్యత్తుకు ప్రమాదం లేదు. మోటారు సైకిళ్ళు ఎక్కవచ్చు. బలమైన ఆహారమూ తినవచ్చు. తప్పకుండా ఆపరేషనే చేయించుకోండి. ఏమీ భయం లేదు.

## సంస్కృతీ వైరుధ్యం

నా వయస్సు 35 సం॥లు. నేను ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నాకు ఇరవై ఏళ్ళు నిండకుండానే వివాహం అయింది. ముగ్గురు పిల్లలు. వేసక్టమీ చేయించుకున్నాను. నా దాంపత్య జీవితం సంతృప్తికరంగా సుఖసంతోషాలతో సాఫీగా ఆనందంగా గడచిపోతున్నది. నా భర్యమీద నాకెంతో ప్రేమ, గౌరవం, ఆకర్షణ, ఎడతెగని వాంఛా ఉన్నాయి.

కాని, నాకున్న గడ్డుసమస్యల్లా పరస్త్రీని కన్నెత్తి చూడలేక పోవడమే! నా ఉద్యోగరీత్యా నేనెన్నో కాక్‌టెయిల్ పార్టీలలోనూ, బాల్‌రూం డాన్సులలోను అన్ని రకాల స్త్రీలతోనూ సోషల్‌గా సన్నిహితంగా వ్యవహరించవలసి వస్తుంటుంది. నా ముందే రోజుకో విధంగా సెక్సీగా తయారవుతూ, కట్‌బ్లౌజులతోనూ, మినీస్కర్ట్‌లతోనూ, వెర్రివెర్రి కొప్పులతోనూ తిరిగే స్టెనోగ్రాఫర్లు, సెక్రటరీలు, అసిస్టెంట్లూ ఉన్నారు గాని వీళ్ళందర్నీ చూస్తే చాలు నాలో ఏదో హేయభావమూ, కంపరమూ పుట్టుకు వస్తాయి. పరాయి స్త్రీని ముట్టుకున్నా, కలిసి డాన్సు చేసినా ఏదో ముళ్ళమీద కూర్చున్నట్లు బాధపడతాను. ఎంతో అన్‌కంఫర్టబుల్‌గా ఉంటుంది. వీలైనంత వరకు వాళ్ళను తప్పించుకోడానికి ప్రయత్నిస్తాను. యిది వాంఛపూరితమైన బాధకాదు. ఏదో వెగటుతో, అసహ్యంతో కూడినది. అలాగే నాకింద పనిచేసే అమ్మాయిలు నన్నాకర్షించటంకోసం, వళ్ళు కనబరుస్తుంటారు. ఊ తివ్వుకుంటూ ఉంటారు. యిలాంటి సమయాల్లో కూడా నాకు ఎంతో హేయం అనిపిస్తుంది. వీలైనంత వరకు ఇగ్నోర్ చెయ్యడానికి ప్రయత్నిస్తాను. లేదా వెగటును ముఖంలోను, చేతలలోను కనబరుస్తాను. ఆ తర్వాత నాలో నేను ఎంత తర్జనభర్జన చేసుకున్నా అంత విముఖత్వానికి కారణం ఏమిటో నాకే బోధపడడం లేదు.

ఇలా నా సాన్నిహిత్యంలోకి వచ్చే స్త్రీలలో చాలామంది నా భార్యకన్నా చాలా అందగత్తెలూ వన్నెలాడులూ అయి ఉంటారు. ఆ సంగతి నాకు తెలుసు. కాని నా భార్య నా కళ్ళముందు నడిస్తే చాలు, కొంచెం పైట తొలగిస్తే చాలు. ఎనలేని మగతనపు కోరిక నాలో పరవళ్ళు త్రొక్కి ప్రవహిస్తుంది. కాని పరాయి స్త్రీలు ఏమి చేసినా ఏదో అసహ్యం నా మనసును ఆవరించుకుంటుంది. ఒకసారి ఒక అమ్మాయితో డాన్సు చేస్తూ కళ్ళు మూసుకుని నా భార్య రూపాన్ని మనసులో నిలుపుకున్నాను. ఆ ప్రయత్నంగా నా చేతులు వేడెక్కి బిగుసుకున్నాయి. "అబ్బ, ఎంత గట్టిగా పట్టుకున్నారు! త్రిల్లింగ్!" అంటూ ఆ అమ్మాయి నా ముఖంలోకి చూసి "అదేమిటి కళ్ళు మూసుకుని డాన్సు చేస్తారు. అసహ్యంగా" అని గద్దించింది. ఒక్కసారి నా కలలన్నీ పెటిల్లున మాయమై ఆమె మీద అంతులేని రోత పుట్టుకువచ్చి ఏదో వంక చెప్పి డాన్సింగ్ ఫ్లోర్‌నుంచి బయట పడ్డాను. ఆమె పాపం నోరు వెళ్ళబెట్టేసింది.

ఈ నా ప్రవర్తన వల్ల నా ఉద్యోగంలో చాలా చిక్కులు తలవంపులు ప్రాప్తించేటట్లు కనిపిస్తోంది. "మా బాస్ వట్టి స్త్రీ ద్వేషి, నపుంసకుడేమో కూడా" అని నాకింద పనిచేసే అమ్మాయిలు గుసగుసలాడుకోవడం రెండు మూడుసార్లు చెవుల్లో పడింది. సరే, సోషల్ ఫంక్షన్స్‌లో ఇలాంటి ప్రవర్తన ఇంకా ఎన్ని చిక్కులు తెస్తాయో చెప్పఖర్లేదు కదా!

ఈ ప్రవర్తనను, ప్రవృత్తిని సరిపెట్టుకుందామని, మార్చుకుందామని ఎంత ప్రయత్నించినా సాధ్యం కావటంలేదండీ. ఇదేమైనా ఘోరమైన మానసిక వ్యాధా? మనస్తత్వ వైద్యులు దీన్ని పోగొట్టగలరా! లేక





యోగ చికిత్స

డా॥ పూషా

ఇందులో

అజీర్తి, మలబద్ధం, బుతుశూల మొ॥ సమస్యలకి, షుగర్ వ్యాధి (డయాబెటిస్)కి, ఆస్మా (దమ్ము)కి, కీళ్ళనొప్పులు, మెడనొప్పి, వెన్నునొప్పులకు, లావు, బరువు, బొజ్జ తగ్గటానికి, బి.పి., హృద్రోగాలకు, దృష్టి దోషాలకూ యోగచికిత్సా విధానాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

ఆచరించండి లాభపడండి!

**దీనికింకేదైనా చికిత్స వుందా? నా కేసుపై మీ అభిప్రాయాలు సెలవిచ్చి, ఏమైనా సలహాలు ఇవ్వవలసిందిగా కోరుకుంటున్నాను.**

జ. ఇది సంస్కృతీ వైరుధ్యానికి సంబంధించిన సమస్య. బొంబాయి వంటి మహా నగరాల్లో స్త్రీ పురుషులు ఎంతో స్వేచ్ఛగా వ్యవహరిస్తారు. ఇంచుమించు అమెరికా, ఇంగ్లాండుల నాగరికత బొంబాయిలో గడ్డకట్టుకు ఉంది.

చేపల్లో సముద్రపు చేపలూ మంచినీటి చేపలూ అని ఉన్నట్లే మనుష్యుల్లో కూడా వారు పెరుగుతున్న సంస్కృతీ వాతావరణాన్ని బట్టి జీవన విధానాలలో తేడా ఉంది. బర్మాలో కొందరు పాముల్ని, కుక్క గొడుగుల్నీ తింటారు గనుక మనం కూడా తినకపోతే అనాగరికులమనుకునే మూర్ఖులు లేకపోలేదు. కామపరంగా మీ క్రింద పనిచేసే స్త్రీ పురుషులకున్న స్వేచ్ఛ, నియమ సంపన్నులైన మీకు అవసరం లేదు. మీ మనస్సుకది సరిపడదు. అలా సరిపడకపోవటం తప్పుకాదు. నియమనిగ్రహాలు లేకుండా కామాన్ని అనుభవించటం పశువుల ప్రవృత్తి అనేమాట నిస్సందేహమే. అక్కడ వివేకానికి తావులేదు. వివేకి అయిన మానవుడు నియమ నిగ్రహాలను తనకుగా తాను విధించుకుని ఆదర్శవంతంగా జీవించాలని చూసి అపహాస్యం పాలు కావచ్చు. అయినా అతని విలువ తగ్గదు. మీ విషయం కూడా యింతే.

ఎంత ఆకలివేసినా సింహం గడ్డి తిననట్లు, కేవలం కామదాహాన్ని తీర్చుకోవటం కోసం మీరున్నూ నానా గడ్డి తినటంలేదు. చివికి, శిథిలమై, మాంసంలేని ఎముక ముక్కల్ని కొరుక్కుంటూ అదే అమృతమనుకుని హేళనగా ఊళపాటలు పాడే నక్కలు మిమ్మల్నేమన్నా మీరు కించపడవలసిన అవసరమూ లేదు. సాధ్యమైనంతవరకూ ఆ వాతావరణానికి దూరంగా ఉండండి. అంతేగాని, మీ నియమ నిగ్రహాలను చెడగొట్టు కోవటానికి ప్రయత్నించకండి.

రామాయణ కాలంలో కూడా ఇలాంటి సమాజమే ఉండేది. అందులోంచే ఆదర్శ పురుషుడుగా రాముడు అవతరించాడు. రాముణ్ణే ఈనాటికీ అందరూ స్మరిస్తున్నారుగాని, ఊరూ పేరూ లేని ఆనాటి సామాజికుల్ని గాదు. ఇది వ్యాధి కాదు: నిధి.

మీ భార్య మీ వలపుల పెన్నిధి. ఆమెతో కలిసి షికార్లు చెయ్యండి. అందరికీ అసూయ పుట్టేలా తిరగండి. దాంపత్యంలోని మాధుర్యం ఎరుగని ఆ చానలు సిగ్గుపడక మానరు.

కోపాన్ని అణచుకోలేక ఒకడు హత్య చేస్తాడు. కామాన్ని అణుచుకోలేక ఒకడు వ్యభిచరిస్తాడు. ఉభయులూ దుర్బలులే!

## ఎలా ప్రేమించను?

**నా వయస్సు 17 సం॥లు. నాకు 2 సం॥ల పూర్వం 9 ఏండ్లు అయిన పిల్లతో వివాహమైనది. 5 సం॥ల ప్రాయంలోనే నాలో కామవాంఛలు ఉద్భవించాయి. మా యింటి పరిసరాలలోనే ఒక ఇంటివారి కొడుకు నాకు స్నేహితుడు. అతనికప్పటికి వయస్సు 22 సం॥లు. అతని వివాహం 4 సం॥ల పూర్వం 13 సం॥ల బాలికతో అయినది. ఆమె నా వయసు గలది. నా స్నేహితుడు ఆజానుబాహుడు. ఆమె కూడా అట్లేనున్నది. నాకంటే కొంచెం పొడవుగానే ఆమె ఉంటుంది. ఆమెకు నాకు స్నేహమేర్పడింది. మానసికంగా మాత్రమే, శారీరకముగా కాదు. నేను నా భార్య చిన్నది విడాకులు ఇస్తానని మా యింట్లో అనగా ఈ విషయము ఆమెకు తెలిసినది. అప్పుడు ఆమె నాతో ఇట్లన్నది. "మంగళసూత్రం కట్టేటప్పుడు బుద్ధిలేదా? కాలు త్రొక్కేటప్పుడు బుద్ధిలేదా?" అని హాస్యధోరణిలో అడగ్గా నేను "నాకు యిష్టం లేదు" అని చెప్పాను. ఆమె నన్ను చూచినప్పుడల్లా చిరునవ్వు నవ్వుతుంది. ఒకొక్క పరిస్థితిలో ఆమె చెయ్యి పట్టుకొని గిల్లిన సంఘటనలెన్నో ఉన్నవి. ఒకనాడు అకస్మాత్తుగా "ఆమె భర్తకు మగతనము లేదు. వట్టి నపుంసకుడని" తెలిసెను. అప్పటినుండి ఆమెపై జాలియే కాక ప్రేమ కూడా ఉద్భవించెను. అప్పుడతను చదువుకున్నవాడగుటచేత నా వద్ద ఉన్న సెక్సు పుస్తకాలను ఇవ్వగా "ఇవి కావు. నేను చదివేటి కథలు కావలెను" అని అనెను. మరియు సెక్సు గూర్చి చర్చలు జరుగు స్థలంనుండి అతడు మెల్లగా జారుకొనును. వారి తల్లిదండ్రులు ఎంత ఖచ్చితం చేసినా ఇంటిలో పడుకొనెడివాడు కాదు. ఇన్ని కారణములను బట్టి అతడు నపుంసకుడే అని నా మనసు గట్టిగా చెప్పుతున్నది. వారి ఇంటిలో నేను ఆమెతో మాట్లాడుటకు సమయం దొరకదు. సమయం చూసి ఆమె నన్ను నా చేతులు పట్టుకొని బాగుగా వత్తును. నేను కూడా వత్తినచో నవ్వును. నేను నవ్వినచో ఆమె నవ్వును. ఆమెతో ఏమి అనాలో తోచుటలేదు. ముఖ్యంగా ఆమె చదువుకున్నది కాదు. నాకు భార్యవలన సుఖం లేదు (చిన్నది కాబట్టి) ఆమెకు భర్త వలన సుఖం లేదు. అందుచే మేమిద్దరము కలుసుకొనవలెను. రహస్యముగా జరుగవలెను. నేను ఆమెతో ఏమని కోర వలెను? లేక ఏ చేష్టల ద్వారా వశపరచుకో వలెను? నేను నాలోని కామవాంఛ తీర్చు కొనుటకే ఆమె పొందు అవసరమని మీరు భావించకూడదు. ఎందుకంటే ఆమెకు ఏ కొద్ది కష్టం కలిగినా నాకు కలిగినట్లే బాధపడును. ఆమె అత్త ఆమెను ఎన్ని చీవాట్లు పెట్టినా అవి నన్నే అన్నట్లు నా మనసు బాధపడేది. ఆమె మాత్రం నిష్కల్మష హృదయురాలు. నేను ఒకసారి ఇట్లన్నాను. "మీ అత్త అంత బాగా చివాట్లు పెడ్తాది. వేరే త్రోవ చూచుకుంటే తప్పా!" ఆమె వెంటనే "తెగిన దారమును అతికితే ఎంతైనా ముడే ఏర్పడుతుంది". అనెను. ఆమె ఇంటివారు ఎన్ని చీవాట్లు పెట్టినా ఆమె చిరునవ్వుతో స్వీకరించి ఇంటిపని, బావి దగ్గరపని చేయును. ఆమె ఆ కుటుంబమునకు ఎంతో సేవ చేయుచున్నది. ఎంత చేస్తే మాత్రం ఏమి లాభం? ఆమెకు శారీరక సుఖం లేదు. ఆమె భర్త ఆమెతో మాట్లాడడు. ఎప్పుడో ఒకసారి తప్ప. కావున నేను ఆమెను మాత్రం హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను. ఇక్కడ ముఖ్యవిషయములు: ఆమెది మా కులము కాదు. వారు మాకంటే పెద్దవారు. నాకు ఆమెతో ఎట్లా మాట్లాడి నా ప్రేయసిగా చేసుకొనవలెనో తెలుపగలరు. ఏమని అడుగవలెను?**

**-కొండపాక**

జ. ఆ అమ్మాయి వయసులో చిన్నదైనా జ్ఞానంలో పెద్దది. "మంగళసూత్రం కట్టేటప్పుడు బుద్ధిలేదా? కాలు త్రొక్కేటప్పుడు బుద్ధిలేదా?" అని హాస్యధోరణిలో మీ గురించి ఆమె అడిగిందంటే తోటి స్త్రీకి తనవల్ల కలిగే అపకారాన్ని ఊహామాత్రంగానైనా సహించగల

మనిషి కాదని దీనిని బట్టి అర్థమవుతున్నది. తన భర్త విముఖత వల్ల తన కాపురం చెడినట్లే మీ విముఖత వల్ల ముక్కుపచ్చలారని మా భార్య కాపురం చెడగూడదన్న దృఢ సంకల్పం ఆమెకున్నది.

అంతేకాదు; మీరు ఆమెని వేరే త్రోవ చూసుకోమని చెప్పినప్పుడు "తెగిన దారాన్ని అతికితే ఎంతైనా ముడే ఏర్పడుతుంద"న్న లోకజ్ఞానాన్ని వెల్లడించింది. తెగించిన ఆడదాని బ్రతుకు అండబ్రతుకు ఒకటేనని ఆమెకు తెలుసు. కనుక కష్టమైనా, సుఖమైనా అక్కడే పడి వుంటుంది గాని, మరొకరికి "ప్రేయసి"గా జీవించటానికి యిష్టపడదు.

ఇప్పుడామె మిమ్మల్ని ప్రేమిస్తున్న మాట నిజమేగాని, సోదరునిగా ప్రేమిస్తున్నది. ఎట్టి పరిస్థితులలోనూ ఆ హద్దు ఆమె దాటదు. దాటటమూ ధర్మం కాదు. మీరున్నూ ఆమెను ధైర్యంచేసి పెళ్ళిచేసుకోగల స్థితిలో లేరు. ఒకవేళ ఉన్నా ఉభయులూ చట్టరీత్యా శిక్షార్హులే అవుతారు. ఇక మీకు రహస్య ప్రేమ కలాపాలే మిగులుతాయి. అవి దొంగతనం కన్నా నీచమైన ప్రక్రియలు. సంఘం కాని, నీతిగాని ఆమోదించరాని విధానాలతో ఈమె పవిత్రమైన ప్రేమను నీచమైన స్వార్థబుద్ధితో పంకిలం చేసుకోకండి.

మీరామెను ప్రేమిస్తున్న మాట నిజమే! ఆమె భర్త నపుంసకుడైన మాట కూడా నిజమే. నపుంసకత్వం శాశ్వతమైనది కాదు. కొన్ని దురభిప్రాయాలవల్ల, దురలవాట్ల వల్ల, ఆత్మవిశ్వాసం లేకపోవటం వల్ల ఆమె భర్త నపుంసకుడై ఉండవచ్చు. ఉభయులకూ సర్దిచెప్పి, నచ్చజెప్పి, అవసరమైతే డాక్టర్ని సంప్రదించటం ద్వారా వారి కాపురాన్ని మీరు బాగుచేయవచ్చు.

ఉత్తమమైన సోదర ప్రేమతో మీరీ కృషి సాగించి వారి ప్రేమ ఆ చంద్రతారార్కం వర్థిల్లేలా చేయండి. అప్పుడే మీ ప్రేమ పవిత్రమవుతుంది. అంతకుమించిన ఏ స్వార్థం చూపినా మీరు ఆమె కన్నుల్లో ఆజన్మాంతమూ శత్రువుగా మిగిలిపోతారు. తస్మాత్ జాగ్రత్త జాగ్రతః.

## అస్ఖలిత బ్రహ్మచర్యం

**సమస్య: "నాకు పెండ్లి కాలేదు. పరస్త్రీ అంటే నాకు సద్భావము. ఏ స్త్రీతోనూ కామ సంబంధాలు పెట్టుకొనెడి వాడనుకాను. మీ "లైంగిక సమస్యలు" అన్న గ్రంథాన్ని చదివి, అందులో మీరిచ్చిన సూచన ప్రకారం కామాన్ని అణచుకునే వాణ్ణి. ఏమంత ఉద్రేకము వచ్చినా మూత్రం పోయడంతో ఆ ఉద్రేకం తగ్గేది. స్త్రీతో రతిసంతృప్తి పొందుట అనారోగ్యమూ, బలహీనమూ అని నా ఉద్దేశ్యము. సంవత్సర క్రితం వరకూ నా అంగం స్తంభించటం, స్ఖలించటం జరిగేవి. ఆరు నెలల నుండి అంగ స్తంభనం లేకుండానే రాత్రి సమయములందు స్ఖలనమగుచున్నది".**

జ. స్త్రీతో పురుషుడూ, పురుషునితో స్త్రీ రతి సంతృప్తిని పొందటమే ఆరోగ్యం, బలమూ. అలా కాక అది బలహీనమూ అనారోగ్యమూ అనుకోవటం కన్నా అనారోగ్య వైఖరి లేదు. శరీరం సుఖం కోసమే కదా; శరీరం ఆరోగ్యకరంగా ఉండటం కోసమే వివాహవిధి ఏర్పడింది. ఈ సత్యాన్ని మరచిపోకండి. సరైన దాంపత్య సంబంధాలు లేనివారి శరీరాలు నరాల వ్యాధులకు నిలయాలై అనతి కాలంలోనే పూర్తిగా పాడవుతాయి.

కామం విషయంలో మీకున్న విద్వేషవైఖరే కామాన్ని అణచుకొనేటట్లు చేసింది. అలా అణచుకోవటం కన్నా గొప్ప తప్పేమీ లేదు.

కామాన్ని నిగ్రహించుకోవలసిందని మేం చెపుతున్నామంటే దానిని అణచుకోవటమని అర్థం కాదు. దానిని అదుపాజ్ఞల్లో పెట్టుకుని, పరిమితంగా, చట్టం, ధర్మం అంగీకరించిన పద్ధతిలో అనుభవించమనే. మీకిప్పటికే పాతికేళ్ళు ఉన్నాయని వ్రాశారు. వెంటనే పెళ్ళి చేసుకోండి.

★


# పెళ్ళి కానుక



మీ స్నేహితుల, బంధువుల పెళ్ళికి - వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాల నిలయం కావాలని ఆకాంక్షించే మంచి మిత్రునిగా మీరివ్వగల అపూర్వ పెళ్ళికానుక! ఈ దిగువ ఆరు పుస్తకాలూ!

కొత్త దంపతులకి అతి ముఖ్యమైన ఈ ప్రచురణల సెట్‌ని గిఫ్ట్‌ప్యాక్‌తో బహూకరించండి!

1. జననాంగ విజ్ఞానం
2. సృష్టిరహస్యం
3. వాత్స్యాయన కామసూత్రాలు (2వ భాగం)
4. కామశిల్పం
5. శీఘ్రస్ఖలనం
6. రతి రహస్యం

**రూ. 190/- + 35/- పోస్టేజీ విలువచేసే ఈ సెట్ రు. 175/-లకే రిజిష్టరు పోస్టేజితో సహా పొందండి.**

**<u>మినీ సెట్</u>: పై ఆరింటిలో మొదటి మూడు ప్రచురణల వెల రూ. 100/- (రిజిస్టరు పోస్టుతో సహా)**

10 రోజుల ముందుగానే ఆర్డరివ్వడం ఉత్తమం

Ramsha-Sirisha Publications, 40, Industrial Estate, SAMALKOT - 533 440



# గ్రంథ సమీక్ష పుస్తక స్వీకారం

ఈ శీర్షికకు రచయితలు తమ గ్రంథాలు, రచనలను సమీక్ష నిమిత్తం పంపవచ్చు. సామాజిక అంశాలపై వెలువడిన రచనలకు ప్రాధాన్యం ఉంటుంది. రెండేసి కాపీలను

**'ఎడిటర్, అభిసారిక'**
**సామర్లకోట-533440, ఫోన్:2327454'కు**
కొరియర్ లేదా పోస్టులో పంపాలి.



**ఆకాశం నేలపాలైంది** (హైకూలు)

**రచన** : లంకా వెంకటేశ్వర్లు
**పేజీలు** : 48, **వెల** : రూ. 20/-
**ప్రతులకు** : లంకా వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రారు, నిడదవోలు.

**విషయం** : "ఒక హైకూల పుస్తకాన్ని మొట్టమొదటి సారిగా వెంకటేశ్వర్లుగారు తీసుకువచ్చారు. వ్రాయడంలో ప్రత్యేకత, భావచిత్రాల ద్వారా భావాన్ని వ్యక్తపరచాలని ఎంత కృషి చేసారో ఈ పుస్తకం ద్వారా మనకు అవగతమవుతుంది." *-అద్దేపల్లి*



**అమ్మ జ్ఞాపకం** (కవితా సంపుటి)

**రచన** : కర్రా కార్తికేయశర్మ
**పేజీలు** : 48, **వెల** : రూ. 25/-
**ప్రతులకు** : కర్రా కార్తికేయ శర్మ, గ్రేడ్ I తెలుగు పండిట్, ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, గంగవరం - 533 288. తూ॥గో॥జిల్లా.

**విషయం** : "ఈ పుస్తకం నిలువెల్లా మాతృత్వపు పరిమళంతో అలరించే ఓ అంగరుస్థంభం." *-గోదావరి శ్రీరామకృష్ణమూర్తి*



**కొబ్బరాకు**

**రచన** : డా॥ ఎల్.కె. సుధాకర్
**పేజీలు** : 90, **వెల** : రూ. 30/-
**ప్రతులకు** : డా॥ ఎల్.కె. సుధాకర్ డోర్ నెం. 9-453/2, గ్రామ పంచాయత్ ఎదురుగా, రమణయ్యపేట, సర్పవరం జంక్షన్, కాకినాడ.

**విషయం** : "ఈ సంపుటి తెలుగు కవిత్వానికి మరొక శక్తిమంతమైన కవిని ప్రామిస్ చేస్తోంది. వస్తువును సునాయాసంగా కవిత్వం చేయగల నేర్పును సాధించుకున్న సుధాకర్ ఈ పుస్తకాన్ని ఎంతో గొప్పగా మలిచారు." *-శిఖామణి*

## SK - MARCH- 2003

ఫిబ్రవరి 2003 అభిసారిక సంచికపై ఆధారపడి సేకరించిన ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబులు రాసి మీ సెక్సు పరిజ్ఞానాన్ని పరీక్షించుకోండి.

1) హార్టు ప్రాబ్లమ్ ఉన్నవారు సెక్సులో పాల్గొనవచ్చు. అవును/కాదు
2) పొట్టపై తెల్లచారలు గర్భవతులకి తప్ప యితరులకి రావు. అవును/కాదు
3) లేజర్ చికిత్సని మూత్రపురాళ్ళు తొలగించడానికి వాడతారు. అవును/కాదు
4) జెల్కింగ్ అంటే అంగం పొడవు పెంచే ఓ పద్ధతి. అవును/కాదు
5) అంగంపై తెల్లమచ్చకి ఒక కారణం బొల్లి (వైటిలిగో) అవును/కాదు
6) ప్లాస్టిక్ సర్జరీ ద్వారా రొమ్ముల్ని చిన్నవి చేయవచ్చు. అవును/కాదు
7) ధాత్ సిండ్రోమ్ అనేది జననాంగ వ్యాధి. అవును/కాదు
8) బూతులు మాట్లాడాలనే కోరికను ____ లాలియా అంటారు. (2)
9) PC కండర వ్యాయామం స్త్రీల మూత్ర విసర్జన సమస్యని నివారిస్తుంది. అవును/కాదు
10) మూత్రనాళపు యిరుకువల్ల మూత్రంలో మంట పుడుతుంది. అవును/కాదు

## SK - FEBRUARY '2003 సరైనజవాబులు

1. <u>అవును.</u>
2. <u>హెమటూరియా.</u>
3. <u>కాదు.</u>
4. <u>గనేరియా</u>
5. <u>అవును.</u>
6. <u>అవును.</u>
7. <u>కాదు.</u> జేమ్స్ సిమాన్స్
8. <u>కాదు.</u> అదొక వేసోయాక్టివ్ ఔషధం.
9. <u>కాదు.</u> మీరు ఊహించినట్టుగా "వారు" తయారవుతారు.
10. <u>కాదు.</u> అతికించి దారి ఏర్పరచడం.

Edited, Printed and Published by **Dr. DVR Poosha, at Ramsha-Sirisha Publications,**
40, Industrial Estate, Samalkot, on behalf of Dharmachakra Press.

కేవలం రూ. 7 లకే

చదవండి !
చదివించండి...!!

THE READERS CHOICE TELUGU WEEKLY

# రోజా

## సచిత్ర వార పత్రిక



మహిళలకు, పిల్లలకు మరియు యూత్‌కు నచ్చే ప్రత్యేకమైన శీర్షికలతో...
వెరైటీ కామెడీ ట్రాక్స్‌తో .... మెగా రైటర్స్‌చే మెగా సీరియల్స్‌తో ....
వారం వారం మీ ముందుకు ముస్తాబై వస్తుంది.













వివరముల కొరకు సంప్రదించండి : రోజా సచిత్ర వార పత్రిక, పోస్టు బాక్స్ నెం. 763, బెంజి సర్కిల్, విజయవాడ - 10. ఫోన్: 0866 - 2493203